కాలుష్య నివారణకు పాలకులు ఆచరణ యోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నారు. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్య నియంత్రణకు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పాలకులు ఎంతగా చెప్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా నగరాల పరిస్థితి రోజురోజుకు ఆందోళనకరంగా తయారవుతున్నది. అదుపు తప్పిన వాయుకాలుష్యంతో దేశ రాజధాని ఢిల్లీనగరం విలవిల్లాడుతున్నది. చలిమంచు తోడుకావడంతో పరిస్థితి మరింతగా విషమిస్తున్నది. కంటి చూపుమేర ఏముందో కానరానంత దట్టంగా అలుముకొన్న వాయుకాలుష్యం కారణంగా ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ కాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వాయుకాలుష్యంవల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపుతొంభై లక్షల వరకు అర్థాంతర మరణాలు చోటుచేసుకుంటున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. గతయేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజారోగ్యపరిరక్షణ కోసం వాయునాణ్యత ప్రమాణాలకు సంబంధించి నిర్దిష్టమైన నివేదికను విడుదల చేసింది. వృద్ధులు, గర్భిణీలు, పిల్లలపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఘనపుమీటరుకు ఐదు మైక్రోగ్రాములలోపు మాత్రమే పీఎం-2.5 గాఢత ఉండాలన్నది ప్రపంచ ఆరోగ్యసంస్థ నిర్ణయించిన ప్రమాణం. నాణ్యమైన గాలి లభించకపోవడం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, నిగూఢంగా మరెన్నో కారణాలు దాగి ఉన్నాయి. గ్రీన్‌పీస్ సంస్థ అధ్యయనం ప్రకారం థాయిలాండ్, టర్కీ, దక్షిణాఫ్రికా, కొలంబియా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా తదితర దేశాల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన దానికంటే అత్యంత తక్కువగా వాయునాణ్యత ఉన్న ప్రాంతాల్లో ప్రజలు జీవిస్తున్నారని ఆ అధ్యయనంలో బయటపడింది. అన్నింటికంటే ఆందోళన కలిగించే అంశం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే దాదాపు ఐదురెట్లు ఎక్కువ కాలుష్యంతో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఇక రాజధాని ఢిల్లీ ప్రతి శీతాకాలంలో కాలుష్యకోరల్లో చిక్కుకుంటూనే ఉంది. ఇందుకు పొరుగునున్న పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో పంటవ్యర్థాలను దగ్ధం చేయడం ఒక కారణం అవుతున్నది. ఆ మంటల నుండి వెలువడే కాలుష్యకణాల పొగ ఢిల్లీని కమ్మేస్తున్నాయి. అయితే ప్రభుత్వం చేపడుతున్న కొన్ని చర్యల కారణంగా కొంతమేరకు తగ్గినా ఆశించిన స్థాయిలో నియంత్రించలేకపోతున్నారు. పంజాబ్, హర్యానాలో వరి ప్రధానం అంటారు. ఒక పంజాబ్‌లోనే దాదాపు డెబ్బై లక్షల ఎకరాలకుపైగా వరి పండిస్తున్నారు. పంటకోతల అనంతరం భారీ మొత్తంలో వరిగడ్డి పొలాల్లో పోగవుతుంది. అది రైతులకు భారంగా మారుతున్నది. దానిని తొలగిస్తే కానీ తదుపరి పంటకు సిద్ధంకాదు. దీంతో ఆ పొలాల్లోనే వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారు. ఆ మంటలతో పొగతోపాటుహానికర వాయువులు కార్బన్ మోనాక్సైడ్, మిథేన్ వంటివి విడుదలవుతున్నాయి. ఈ వ్యర్థాలను తొలగించేందుకు యంత్రాలు అందుబాటులోకి వచ్చినా వాటికి అయ్యే ఖర్చు అన్నదాతలకు భారంగా ఉంది. భారత్‌లో మూడువంతులకుపైగా నగరాలు, పట్టణాల్లో వాయునాణ్యతకు తూట్లు పడ్డట్లు కేంద్ర కాలుష్యమండలి ఏనాడో నిర్ధారించింది. హైదరా బాద్‌లో పరిస్థితి కూడా ఆందోళనకరంగా తయారవుతున్నది. పర్యావరణం, నీటి, గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఒక సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందనే విషయం వెలుగు చూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు బయట పడింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళి కణాలు అత్యధికంగా ఉన్నట్లు వెలుగు చూసింది. దీనికి తోడు వాహన కాలుష్యం పరిమితులు దాటి పెరిగిపోతున్నది. నగరాల శివారుల్లో ఉన్న పరిశ్రమలు గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. దాదాపు ఐదు దశాబ్దాలుగా కొన సాగుతున్న అటు మూసీ, ఇటు హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన ఇంకా ఒక కొలిక్కిరాలేదని చెప్పొచ్చు. ఇప్పటికీ కొన్ని పరిశ్రమలు మూసీలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగు నీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తి స్థాయిలో కాలుష్యకాసారాలుగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాల వారికి కలిగిస్తున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇక వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. చట్టాల మీద చట్టాలు తెస్తున్నారు, సవరణలు చేస్తున్నారు. అయినా ఆశించిన మేరకు ప్రయోజనం చేకూరడం లేదు. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ వాయుకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించి అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

మహాత్ములు సంపద కలిగినప్పుడు వికసించిన తామరపువ్వులా ఉంటారు. ఆపదలను ఎదుర్కొనేటప్పుడు పెద్ద గండశిలవలె ధైర్యం చెదక ఉంటారు.



భర్తృహరి

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

## ప్రజావాక్కు



### క్షీణిస్తున్న ఉపాధి

దేశంలో తాజాగణాంకాల ప్రకారం నిరుద్యోగిత అత్యల్పస్థాయికి 8.3శాతానికి చేరుకోవడం ఆందోళనకర పరిణామం. ముఖ్యంగా గ్రామాలలో నిరుద్యోగిత తగ్గడం గ్రామీణ భారత వికాసంపై ప్రభుత్వాలఅశ్రద్ధను తేటతెల్లంచేస్తోంది. కొత్త ఉద్యోగాల కల్పన అటుంచి సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల కారణంగా పదుల లక్షలసంఖ్యలో ఉద్యోగాలు కోల్పోయినస్థితిని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తేటతెల్లం చేసింది. 2013-2021 మధ్య మహిళా శ్రామిక శక్తి 36 నుండి9.24 శాతానికి దిగజారడంమరొక ఆందోళనకర పరిణా మం.గత రెండుసంవత్సరాలలో తయారీ రంగం, పారిశ్రామిక ఉత్పత్తి, వ్యవసాయం, వినిమయ వస్తూత్పత్తి ఇలా దాదాపుగా అన్ని రంగాలలో ప్రగతి క్షీణించింది. మన జిడిపి బంగ్లాదేశ్ కంటె తగ్గిపోయింది.ప్రపంచంలో ఆర్థికమాంద్యం అగ్రదేశాల నే అతలాకుతలం చేస్తుండగా ఆ ప్రమాదం ఇప్పుడు భారత్‌ను కూడా తాకబోతోందని, ఈ నేపథ్యంలో నిరుద్యోగిత మరింత క్షీణించవచ్చునని నివేదికపట్ల ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చలితో ఉక్కిరిబిక్కిరి

చలి తీవ్రత పెరగడంతో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు తీవ్రంగాఇబ్బంది పడుతున్నారు.జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్‌తో చాలామంది ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. చలి బారి నుండి కాపాడుకునేందుకు అనేక తంటాలు పడుతున్నారు. ఉదయంపూట ఆఫీసులకు, డ్యూటీలకు వెళ్లేవారు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు.చలివల్ల కలిగే దుష్ప్రభావాలు, అనారోగ్యాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య ఆరోగ్యశాఖ తగిన సూచనలు చేయాలి.

-తోట యోగేందర్, నల్గొండ జిల్లా

### కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వాలి

అన్నదాతలకు రైతుబంధు, బీమా అందిస్తూ తెలంగాణ సర్కారు దేశంలో ఆదర్శంగా నిలుస్తోంది. బంధుబీమాతో రైతాంగ సంక్షేమానికి, వ్యవసాయ ప్రగతికి సిఎం కెసిఆర్ బాటలు వేస్తున్నారు. ఈ రైతుబంధును కౌలు రైతులకు వర్తింపచేయకపోవడం మాత్రం బాధాకరం. వీళ్లందరికి బంధు, బీమా సైతం అందించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అసలు రైతుల మాదిరిగానే వీరూ పెట్టుబడి పెట్టి,కౌలుచెల్లిస్తూ సాగు చేస్తున్నారు. దిగుబడిలో లాభనష్టాలు భరిస్తున్నారు. రెండు విధాల వ్యయం వెచ్చిస్తున్నా పెట్టుబడి సాయానికి నోచుకోవడం లేదు.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

### మంచినీళ్ల వ్యాపారం పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్‌వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారంమూడుపువ్వులు ఆరుకాయలుగాసాగుతుంది. పల్లెలు, పట్టణాలు,నగరాలలో గుర్తింపులేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి రూ.30 వరకు వసూల్ చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్ల తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యం బారినపడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రంచేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్ల ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సరిహద్దు వివాదం

నవంబరు నెలలో అట్టుడికిన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం మళ్లీ రాజుకుంటుండడం బాధాకరం. కర్ణాటకలోని బెళగాని, బీదర్ తదితర ఐదు నగరాలను, 865 గ్రామాలను తమ భూభాగంలో కలపాలంటూ ఈ నెల 27వ తేదీన మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి ఆ ప్రతిని కేంద్ర ప్రభుత్వానికి పంపింది. వెనువెంటనే కర్ణాటక అసెంబ్లీ కూడా తమ ప్రయోజనాలను కాపాడాలని, మహారాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని పరిశీలించరాదంటూ పై తీర్మానం చేసిన ప్రతిని కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపింది. దానితో ఇరు రాష్ట్రాలమధ్య సరిహద్దు చిచ్చుమరొకసారి రగిలింది.ఒక రాష్ట్రానికి చెందిన బస్సులను,వాహనాలను మరొకరు ధ్వంసం చేయడమో లేక తగులబెట్టడమో, వాటిని సరిహద్దుల దగ్గర గంటల తరబడి చెకింగ్ పేరిట ఆపివేయడమో చేస్తుండడం వలన ఇక రాష్ట్రం నుండి మరొకరాష్ట్రానికి ప్రయాణం చేసే ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. తక్షణం కల్పించుకొని ఈ వివాదానికి స్వస్తి పలకాలని కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తులను కేంద్రం పరిగణించకపోవడం దురదృష్టకరం.

-సి. సాయి, శ్రీకాకుళం

### సామాజిక కార్యకర్తలకు ప్రోత్సాహకాలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ స్థాయిల లోని, వివిధరంగాలలో సామాజిక సేవ చేస్తున్న మండల, జిల్లా,రాష్ట్రస్థాయిలో వారినిగుర్తించి జనవరి 16 గణతంత్ర దినోత్సవంసందర్భంగా,అలాగే ఆగస్టు15రోజున ప్రత్యేకంగా ప్రశంస పత్రంతోసన్మానించి నేటితరం ప్రజలకు స్ఫూర్తిగా ఉండేవిధంగా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అన్నదాతలకిది కాంతిలేని సంక్రాంతి

**భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు గుర్తించాలి. అది గుర్తించిన నాడు రైతు సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆరు దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా...అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, ఓట్లు గుంజి నిను మరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు, నీవే దిక్కని వత్తురుపదవోయ్.. రోజులు మారాయి' అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆ రోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యేరోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ఆనాడే పల్లె సీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి.**

దామెర్ల సాయిబాబ

'మేమందరం క్షేమంగా ఉన్నాం, మీరంతాక్షేమంగా ఉన్నారని తలుస్తాం అంటూ ఉత్తరం రాయడం ఆరంభిస్తాం. ఏ భాషలో రాసినా అదే సంప్రదాయంతో ఆరంభిస్తాం. కానీ ఇంటిల్లిపాది రోగాలబారిన పడి సకలఅవస్థలు పడుతున్నా, లేవలేని స్థితిలో కుటుంబ సభ్యులు మంచానికి అతుక్కుపోయి ఉన్నా ఉత్తరం మాత్రం క్షేమంగా ఉన్నామని ప్రారంభించడం ఆనవాయితీ. ఆ తర్వాత నాన్నకు కరోనా, నానమ్మ జారిపడి కాలి విరిగింది, అమ్మకు ఆస్తమా ఎక్కువైంది మంచం మీదనే ఉంది ఇలా ఒక్కొక్కరు ఎలాంటి వ్యాధితో బాధపడుతున్నారో వివరిస్తారు. ఆ ఉత్తరం ఆసాంతం చదివితే ఆఇంట్లో ఎవరూ ఆరోగ్యంగా లేరని అర్థమవుతుంది.అయినా క్షేమం మాటలతోనే ప్రారంభిస్తారు. మనకు అనాదిగా వస్తున్న ఆచారం, సంప్రదాయం ఇది. మన పండుగల శుభాకాంక్షలు అలాంటి పరిస్థితికి అద్దంపడుతున్నాయేమోననిపిస్తున్నది. ముఖ్యంగా అన్నదాతల విషయంలో మాత్రం మరో వాదనకు తావులేకుండాపోతున్నది. సకల సౌకర్యాలతో అష్టలక్ష్మలతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలు జరుపుకుంటుంటాం. జరుపుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగుకుంటూ కష్టాలఊబి నుంచి బయట పడలేక సకల అవస్థలుపడుతూ అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితులను అనుభవిస్తూ ఆనందంగా గడపడం అందరివల్ల సాధ్యమయ్యే పనేనా అనేదేప్రశ్న. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవనాధారం వంటివి.అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనే విషయాన్ని కూడా కాదనలేం.అందులో సంక్రాంతి దేశమంతా వేర్వేరు పేర్లతో చేసుకుంటున్నా తెలుగువారికి పెద్దపండగే కాదు పెద్దల పండుగ కూడా. తమ పెద్దలనుస్మరించుకుని గత స్మృతులు గుర్తుతెచ్చుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడిపే పండుగఇది. అన్ని పండుగల కంటే విశిష్టత ఈ పండుగకు ఎక్కువగానే ఉంది. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగ ముడిపడి ఉందనేది వాస్తవం.అందుకే నగరాలు, పట్టణాల్లో ఉండే వారు ఈ పండుగకు ఎక్కువసంఖ్యలో గ్రామాలకు చేరుకుంటారు. గ్రామీణ వాతావరణంలో మునిగి తేలుతూ ఆనందంతోగడపాలని అభిలషిస్తారు. ఈ పండుగను ఎంత బాగా జరుపుకుంటున్నారనే దాన్నిబట్టే వ్యవసాయరంగం అదే జీవనాధారంగా పల్లెసీమల్లో ఉన్న రైతుల పరిస్థితినిఅంచనా వేసుకోవచ్చు. ప్రస్తుతం దేశంలో రైతుల పరిస్థితి అంత ఆనందకరంగా లేదు. కొన్నేళ్లుగా సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న హరితవిప్లవమని పాలకులు ప్రకటనలు చేస్తున్నా,కోట్లాది రూపాయలు వ్యవసాయరంగానికి కేటాయిస్తున్నా, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు పదేపదే చెబుతున్నా నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లు రైతుల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది. ఆందోళనకరంగా తయారవుతున్నది.అతివృష్టి, అనావృష్టితో రైతులు విలవిల్లాడిపోతున్నారు. దేశంలో రైతుల బలవన్మరణాలు నిత్యకృత్యమైపోయాయి. తమ కుటుంబాలను అనాథలుగా మిగులుస్తున్నారు. ఈపాపం అంతా గతప్రభుత్వాలదేనని ప్రస్తుత పాలకులు వక్కాణిస్తున్నారు. వాస్తవంగా చూసినా గత రెండుమూడు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యంచేసిన మాట వాస్తవమే. పొరుగునున్న చైనా,కొరియా,జపాన్‌లు వంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడిని పెంచడమే కాక వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చుకుంటే మనదేశంలో మాత్రం పరిశోధనలను పాడుపెట్టి ముప్పైనలభై సంవత్సరాల క్రితంనాటి పాత వంగడాలతో కాలం గడుపుతున్నారు. నీటి యాజమాన్య పద్ధతిలో ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగు మందులు వాడకంలో మెలుకువలు కనిపెట్టి రైతులకు సమాచారం అందించి, అవగాహన పెంచలేకపోతున్నారు. మార్కెటింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అవసరం మేరకు గోడౌన్‌లు, శీతల గిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు గిట్టుబాటు ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాంగం లేదు. దళారులకు ఉన్న అవగాహన ముందు పాలకులకు ఆలోచన కూడా లేదేమోననిపిస్తున్నది. దళారులు రాబోయే కాలంలో ఏయే పంటలకు డిమాండ్ ఉంటుంది,వేటికి ఉండదు లాంటివి ముందుగా అంచనా వేసుకొని నిల్వలు చేసుకుంటున్నారు. వారి అంచనాల ప్రకారం డిమాండ్ పెరగగానే,వాటిని మార్కెట్లోకిదించి రేట్లు ఇష్టానుసారంగా పెంచుకోవడం అనవాయితీగా మారిపోయింది. ఇలాంటి కారణాలతో వ్యవసాయం గిట్టుబాటుకాని వ్యాపకంగా మారిపోయింది. రైతులకు అదితప్పమరో వ్యాపకంలేదు,రాదు, తెలియదు.

## ఒక్క మాట

దీనికి తోడు ఒకపక్క ప్రకృతి వైపరీత్యాలు,అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టి అన్నట్లుగా ప్రకృతి అన్నదాతలపై పగబట్టి వ్యవహరిస్తున్నది.ఇంకొకపక్క వ్యవసాయరంగంలో ఏనాటి నుంచో కొనసాగుతున్న పాతపద్ధతుల కారణంగా పంటలునష్టపోతున్నారు. ఖర్చుపెరిగి, రాబడి తగ్గి అప్పులపాలైపోతున్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటే ఒకయేడాది నష్టంవచ్చినా తట్టుకోగలరు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఎంత పండిస్తే అంత నష్టం వచ్చే పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. దేశ ఆర్థికవ్యవస్థకు వ్యవసాయరంగం వెన్నుముకలాంటిది.ఆహార భద్రత కల్పించడంలోనూ, ఎగుమతుల ద్వారా విదేశీమారక ద్రవ్యం ఆర్జనలో, పరిశ్రమలకు ముడిపదార్థాలు సమకూర్చడంలో గ్రామీణ ఆర్థికవ్యవస్థను పటిష్టపరచడంలో వ్యవసాయరంగానిదే కీలకపాత్ర. అలాంటి వ్యవసాయరంగం నేడుసంక్షోభంలో కూరుకుపోతున్నది. ఈకష్టాల నుంచి రైతులను గట్టెక్కించేందుకు అన్నదాతల ఆదాయాన్ని 2022-2023నాటికి రెట్టింపు చేయాలని కేంద్రం సంకల్పించింది. అందుకోసం ఏడు అంశాలను రూపొందించింది. అశోక్ దాల్వాయి నేతృత్వంలో కమిటీని నియమించింది. 2015-16లో నమోదు అయిన రైతులవార్షిక ఆదాయం తొంభైఆరువేల నుంచి 2022-23 నాటికి ఒకలక్షా తొంభైరెండువేలకుపైగా పెంచడమే లక్ష్యంగా కమిటీ విధివిధానాలు రూపొందించింది. రెట్టింపు ఏమోకానీ ఈ ఐదేళ్లలో రైతులఆదాయం అంతకంతకు తగ్గిపోయింది,పోతున్నది. ఈ ఖరీఫ్ సీజన్‌లో కూడా వర్షాలు అనుకూలంగా సకాలంలో కురిసినా, దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలు అదనంగా సాగు అయినా దిగుబడులు మాత్రం అంతంతమాత్రమే వచ్చాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వరి రైతులకు దిగుబడులు భారీగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో గతంలో ఎకరాకు నలభైబస్తాల వరకు దిగుబడి వచ్చే ధాన్యం నేడు ఇరవై, ఇరవైఐదు బస్తాలకు పడిపోయింది. ఇందుకు వాతావరణం అనుకూలించకపోవడమే కారణమని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇక చీడపీడలు పంటలను నాశనం చేస్తున్నాయి. ఏ క్రిమిసంహారక మందులు నాణ్యమైనవో, నాసిరకమో, నకిలీవో తెలియని విచిత్ర పరిస్థితి. వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న దారుణ అలసత్వం,అవినీతి,అన్నదాత భవిష్యత్తుకు సమాధి కడుతున్నాయి. ఇంకొక పక్క గిట్టుబాటుధర లేక, అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లుగా తయారైంది. ఇక పాలకులు గొప్పగా చెప్పుకునే ఉపాధి హామీ పథకం గ్రామీణ రంగానికి ఎంతమేలు చేసిందేమోకానీ దళారులకు, కొందరి అధికారులకు,ఇంకొందరి రాజకీయ నాయకులకు కల్పతరువుగామారింది. వీటన్నింటిమించి వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది, చూపుతున్నది.కూలీల కొరతతో అన్ని వసతులు ఉండి దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలు బీడుభూములుగా మారుతున్నాయి. ఎంతో మంది రైతులు వ్యవసాయాన్నితగ్గించుకుంటున్నారు. మరికొందరు రైతులు కాడి కిందపెడుతున్నారు.మరో జీవనాధారంలేక,చేతరాక, ధైర్యం చాలనివారు మాత్రం గత్యంతరం లేనిపరిస్థితుల్లోమాత్రమే వ్యవసాయం కొనసాగిస్తున్నారు. ఆత్మాభిమానం చంపుకోలేక, ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎవరెన్ని చెప్పినా, ఎన్ని కమిటీలు వేసినా, మరెన్ని సిఫారసులు చేసినా పాలకులు ఎంత నమ్మబలుకుతున్నా అన్నదాతల మృత్యుఘోష ఆగడంలేదు. అటు ఆత్మహత్యలు ఇటు రానురాను వ్యవసాయాన్ని వదిలిపెట్టేవారి సంఖ్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఇది నానాటికి పెరిగి వ్యవసాయం ఆగిపోయే రోజువస్తే దేశానికి ఇంతకంటే ప్రమాదకర పరిస్థితి ఇంకొకటి ఉందా అనిపిస్తుంది. ఇంతటి దుస్థితిలో వ్యవసాయరంగం ఉంటే రైతులు రకరకాల కష్టాలఊబిలో కూరుకుపోతుంటే వారి ముఖాల్లో సంక్రాంతి కాంతి ఎలా వెల్లివిరుస్తుంది? రైతులకు సంబంధించినంత వరకు ఇది కాంతిలేని సంక్రాంతి. వారి మనసులో నుండి ఆనందోత్సవాలు వెల్లివిరిసిన నాడే నిజమైన సంక్రాంతి. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనంద నృత్యాలు చేస్తాయి. అంతవరకు ఉత్తరాల్లోని క్షేమంలాగానే శుభాకాంక్షలు కొనసాగుతాయి.చివరిగా ఒక్కమాట భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు గుర్తించాలి. అది గుర్తించిన నాడు రైతు సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆరు దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా...అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, ఓట్లు గుంజి నిను మరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు, నీవే దిక్కని వత్తురుపదవోయ్.. రోజులు మారాయి' అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆ రోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ఆనాడే పల్లె సీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి. ●

# పతనంవైపు పాకిస్థాన్ పయనం

ప్రసాదరావు

ఆసియా ఖండంలో గత సంవత్సరం అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టిన దేశంగా శ్రీలంక చరిత్ర పుటల్లో చేరింది. ప్రస్తుతం రాజకీయ సంక్షోభం నుండి బయటపడినా, ఆర్థిక పరిస్థితి మాత్రం అమ్మో?అన్నట్లు ఉన్నది. తాజాగా మన పొరుగుదేశమైన పాకిస్థాన్ ఈ జాబితాలో చేరనుందా?అనే ప్రశ్న కనపడుతుంది. గతసంవత్సరంలో ఎన్నడూ లేనంతగా వరదలు చవిచూసింది. అపార నష్టంతో కూనారిల్లింది. మనలాంటి దేశం చేసే సహాయాన్ని కూడా చేజేతులా జారవిడుచుకున్నది. ఇక ఇమ్రాన్ ఖాన్ నాయకత్వం వద్దుఅని, ప్రస్తుతం షాబాజ్ షరీఫ్ నాయకత్వంలోనే దేశం నడుస్తున్నవేళ, గతంలో ఎన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం, అధికధరలు, నిరుద్యోగం వంటి సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. పొరుగు దేశాలతో ముఖ్యంగా అఫ్ఘానిస్థాన్‌తో వైరం ముదురుతుంది. మనదేశంతో దూరంగా ఉండే ప్రయత్నాలు చేస్తున్నారు.అంతర్జాతీయంగా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చే పరిస్థితి తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు చెబుతున్నా, ఉగ్రవాదం,ఉగ్రవాదులు పూర్తిగా నివారించలేకపోయారు అనే మాటవాస్తవం. తాజాగా మనదేశ సరిహద్దుల్లో చొరబాట్లు, ఉగ్రవాదులు తరచూ అక్రమంగా ప్రవేశిస్తున్నారు.డ్రోన్స్ ద్వారా తరచూ దాడులకు పాల్పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులను ప్రస్తుత పాక్ పాలకులు నియంత్రించాలి.వర్తక,వాణిజ్యం, పర్యావరణ కాలుష్యం, అధిక రుణాలు వెంటాడుతూనే ఉన్నాయి. పాకిస్థాన్‌లో ఉన్న ప్రస్తుతపరిస్థితులపట్ల ఆదేశ ప్రజలు తీవ్రమైన భయభ్రాంతులకు గురి అవుతున్నట్లు పలు మాధ్యమాల ద్వారా బహిర్గతం అవుతుంది. దీనిలో భాగంగా పాక్ ప్రజలు వలసబాట పడుతున్నారు.ఇటీవలకాలంలో ప్రజలు తమ జీవనోపాధి కోసం ఇతరదేశాలకు వలసలు వెళ్తున్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ప్రజల జీవితాలు దుర్భరం అవుతున్నాయి.తినడానికి తిండిలేని జనం రోజురోజుకు పెరిగిపోతున్నారు. విద్య,వైద్యం అందించేందుకు ప్రభుత్వం వద్ద తగిన నిధులులేవు. విదేశీ మారకద్రవ్య నిల్వలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. దీంతో భవిష్యత్తులో పాకిస్థాన్ మరో శ్రీలంకగా మారే అవకాశం కనపడుతుంది అని అంచనా వేస్తున్నారు. రాజకీయ, ఆర్థిక, అస్థిరతల మధ్య దేశం గత కొన్ని సంవత్సరాలుగా కొట్టుమిట్టాడుతోంది. ముఖ్యంగా పాక్ సైనిక పాలనలోతీవ్రంగా నష్టపోతున్నది అని నిర్వివాదాంశం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాల పూర్తయినా, ఎక్కువ కాలం పాక్ సైనిక పాలనలో ఉండుట గమనార్హం. దానికితోడు, ఉగ్రవాదం వెంటాడుతూనే ఉంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధదేశాలు నిధులు మంజూరుకు ముందుకు రాకపోవడం, పర్యాటకం పరంగా వెనుకబడుట,పారిశ్రామిక, వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందకపోవడం,వివిధరకాల ఆంక్షలు, మహిళలు వెనుకబాటుతనం ఇటువంటి అంశాలు అన్నీయు పాక్‌ను వెంటాడుతున్న సమస్యలు. దీనికంతటికి ప్రధాన కారణం దేశంలో రాజకీయ సుస్థిరత లేకపోవడం. ఇటువంటి పరిస్థితుల్లో నేడు పాకిస్థాన్ అనేకరంగాల్లో అభివృద్ధిలో ఆమడదూరంలో ఉంది. పనిలేక, తిండిలేని స్థితిలో పాక్ ప్రజలు తల్లడిల్లుతున్నారు. పొరుగుదేశాలకు వలసలు వెళ్తున్నారు. కొందరైతే తమ సొంత ఇండ్లను,ఆస్తులను సైతం అమ్ముకుని, శాశ్వతంగా ఇతర దేశాలకు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు అని పలు నివేదికలు చెబుతున్నాయి. దీనిని బట్టి పాక్‌భవిష్యత్ అంధకారంలో ఉండేటట్లు కనపడుతుంది.ఇకనైనా పాలకులు ఉగ్రవాదానికి, సహకరిస్తున్న సంస్థలపై కఠినచర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పించాలి.ముఖ్యంగా మూడుపూటలా తిండి దొరికేపరిస్థితి కల్పించాలి.రాజకీయసుస్థిరతకు ప్రాధాన్యత కల్పించాలి. అలాగే డార్క్‌వెబ్ పాక్‌నువెంటాడుతున్న మరో సమస్య. గత పాలకులు అనేకమంది అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. చెప్పేది ఒకటి,చేసేది మరొకటి అనే విధానానికి స్వస్తి చెప్పినప్పుడే పాక్‌మరో ప్రజాస్వామ్య అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చోటు సంపాదించుకుంటుందనేది నిర్వివాదాంశం. ●

# విదేశీ విద్య సామాన్యులకు అందేనా?

జె.జె.సి.పి. బాబూరావు

దేశంలో తొలిసారిగా విదేశీ విశ్వవిద్యాలయాలను నెలకొల్పేందుకు వీలుగా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యు.జి.సి) భారతదేశంలో ఉన్నత విద్యాసంస్థల ప్రాంగణాల ఏర్పాటు, నిర్వహణ పేరుతో ముసాయిదా నిబంధనలను విడుదల చేయడం విస్మయానికి గురిచేసింది. ఆయా విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇచ్చే దిశగా యుజిసి ఛైర్మన్ శరవేగంగా అడుగులు కదుపుతూ ముసాయిదా ప్రతిపాదనలపై 18వ తేదీలోగా సలహాలు, సూచనలు పంపించాలని పేర్కొనడం అటు విద్యార్థులనే కాకుండా ఇటు అధ్యాపకులు, విద్యారంగ మేధావులను తీవ్రంగా కలచి వేస్తుంది. జాతీయ విద్యావిధానం 2020 సిఫార్సుల మేరకే విదేశీ విశ్వవిద్యాలయాలను స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అవి అంతిమంగా సంపన్న వర్గాల లబ్ధికే దోహదపడే విధంగా ఉంటాయని స్థూలంగా అంచనా వేయవచ్చు. దేశీయ విద్యార్థులకు దేశంలోనే అధిక నాణ్యత గల అంతర్జాతీయ విద్యని అందించడం అనే లక్ష్యంతో విదేశీ విశ్వవిద్యాలయాలను స్వాగతిస్తున్నట్లు ఆయన వ్యక్తీకరించడం ఏమాత్రం సహేతుకంగా కనిపించడం లేదు. దేశాన్ని విశ్వవిద్యాకేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు రూపొందించినట్లు యుజిసి ఛైర్మన్ పేర్కొన్నారు. అవి యథార్థానికి ఆమడ దూరంలో ఉన్నాయని చాలా స్పష్టంగా అర్థమవుతుంది. వివిధ దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాలు మనదేశంలో విద్యాసంస్థలను ఏర్పాటుచేసే అవకాశం ఉన్ననూ విద్య మరింత వ్యయంతో కూడుకున్నదిగా మారి బలహీనవర్గాలకు అందని ద్రాక్షగా పరిణమించే ప్రమాదాన్ని ఆయన గుర్తించకపోవడం ఏమాత్రం సహేతుకం కాదు. విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు పొందాలనుకునే మనదేశ విద్యార్థులలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు ఉంటే వారికి వివిధ మార్గాలలో ఆర్థిక సహాయం అందించే విధంగా వెసులుబాటు కల్పిస్తామని వెల్లడించారు. ఇది ఏమాత్రం నమ్మశక్యంగా కనిపించడం లేదు. విదేశాలలో చదువుకోవడానికి మన దేశం నుడి యేటా దాదాపు ఐదు లక్షల మంది విద్యార్థులు వెళుతున్నారని, దేశంలోనే విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పడితే వారికి నివాస వ్యయం, ట్యూషన్ ఫీజు తగ్గి మరింత తక్కువ ఖర్చుతో వారు కోరుకున్న విదేశీ విద్యని అభ్యసించగలుగుతారు అనే వాదన సహజంగానే ముందుకు వచ్చిననూ మరో రకంగా టాప్ 500 ర్యాంకులలో గల విదేశీ మాతృవిద్యాలయాలలో ఉన్న విద్యాప్రమాణాలు భారతదేశంలో నెలకొల్పబోయే విద్యాసంస్థల్లో ఏ మేరకు సాధించబడతాయో అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగానే



మిగిలిపోగలదు. అంతేకాకుండా ఆయా స్వదేశీ విద్యార్థులు విదేశాలలో చదువుకుంటూనే సంపాదించుకునే అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఒకవైపు అనువైన ఫీజులు అంటూనే మరోవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునే స్వేచ్ఛని ఆయా విదేశీ విశ్వవిద్యాలయాలకు వదిలివేయడం అంటేనే ఫీజులు అత్యధిక స్థాయిలో ఉండబోవచ్చు అనే విషయాన్ని చాలా సులువుగా ప్రాథమికంగా అంచనా వేయవచ్చు. దీనిని బట్టి విదేశీ విద్య మొత్తం కార్పొరేట్ ఆధీనంలో వ్యాపారాత్మకంగా మారబోతుంది అనే విషయం చాలా స్పష్టంగా అర్థమవుతుంది. మొత్తానికి విశ్వవిద్యాలయాల పేరుతో భారతీయ సంపదను విదేశాలకు కొల్లగొట్టడానికి అనువుగా ముసాయిదా ప్రతిపాదనలు ఉండడం విస్తుగొలుపుతుంది. ఫీజుల నిర్మాణం పారదర్శకతని పాటిస్తూ సహేతుకంగా ఉండాలి అనే తూతూ మంత్రపు నిబంధనలు ఉండడం గమనార్హం. ఒకపక్క విదేశీ విశ్వవిద్యాలయాలు స్థాపించే సంస్థలు తాము ప్రారంభించబోయే కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన ఫీజుల వివరాలను 60రోజుల ముందే వెల్లడించాలని పేర్కొంటూ మరోపక్క దేశంలో క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్న ఆయా విదేశీ విశ్వవిద్యాలయాలు తమ అడ్మిషన్ ప్రక్రియ, ఫీజుల నిర్మాణం, వారి మాతృక్యాంపస్‌లకు నిధులని స్వదేశానికి పంపించే స్వేచ్ఛని కలిగి ఉంటాయి అని యు.జి.సి ముసాయిదా ప్రతిపాదనలో పేర్కొనడం స్వేచ్ఛా వాణిజ్యానికి దోహదంచేసే విధానానికి బలాన్ని చేకూరుస్తుంది అనే విషయం చాలాస్పష్టంగా తేటతెల్లం అవుతుంది. నిజానికి భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతించేందుకు భారతప్రభుత్వం 1995 నుండి విఫల ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అందుకు సంబంధించి తొలిబిల్లును 1995లో తీసుకురాగా అది పలు కారణాలతో అది ముందుకు కదలలేదు. మళ్లీ 2005-06లోనూ ముసాయిదా చట్టాన్ని తీసుకొచ్చిననూ అది కూడా కేబినెట్ దాకా వెళ్లి అక్కడే ఆగిపోయింది. చివరగా 2010లో యుపిఏ-2 ప్రభుత్వం విదేశీ విద్యాసంస్థల బిల్లుని ప్రవేశపెట్టగా కొన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకించగా అది పార్లమెంట్ ఆమోదాన్ని పొందడంలో విఫలమైనది. విదేశీ విద్యని భారతదేశ విద్యార్థులకు చేరువ చేయడమే ప్రధాన ఉద్దేశ్యమని నూతన విద్యావిధానం మార్గదర్శకాల ప్రకారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వెల్లడించినప్పటికీ అది ముమ్మాటికీ సంపన్నుల కోసమే దోహదం చేస్తుంది తప్ప సామాన్యులకు ఒరిగేది ఏమీ లేదు. సామాజిక న్యాయం అమలు కానేకాదు. ఆయా విదేశీ విశ్వవిద్యాలయాలు దేశీయ విశ్వవిద్యాలయాలను మరింతగా దెబ్బతీస్తాయి అనడంలో ఏమాత్రం సందేహం లేదు.ఇప్పటికే దేశీయ విశ్వవిద్యాలయాలలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. ఫలితంగా విద్యా ర్థుల భవిష్యత్తు మరింత ప్రమాదకరంగా మారనుంది. ●

# నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, జనవరి13, ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని భోగి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ భోగభాగ్యాలతో తులతూగాలని, అందరికి మంచి ఆరోగ్యం, సంపదలు కలగాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని శుక్రవారం భోగిమంటలు కార్యక్రమంలో పాల్గొన్నార. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి పార్టీనాయకులు, వివిధహోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం కావాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 13, ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని,హౌసింగ్,నగరపాలక సంస్థ అధికారులను నగర కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు.శుక్రవారం నగర పాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో ఇంజనీరింగ్ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం,స్వచ్ఛ సర్వేక్షణ్ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో అన్నిరకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని లబ్దిదారుల ఇళ్ళ నిర్మాణం చేసుకునేలా సచివాలయ కార్యదర్శులు,నోడల్ అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు.ఉగాది నాటికి ప్రతిలే అవుట్‌లో ఇళ్ళగృహ ప్రవేశాలకు సిద్దం చేయాలన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా టాయ్‌లెట్స్ 2.1మేరకు నగరంలోని పబ్లిక్ టాయ్‌లెట్స్ మరమ్మత్తులు పూర్తిచేయాలని ఆదేశించారు.నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించి,ప్రతి సచివాలయ పరిధిలోని పనులు వేగంగా,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా ఎమినిటి కార్యదర్శులు పరిశీలించాలన్నారు.సమావేశంలో డిప్యూటి కమీషనర్ టి.వెంకటకృష్ణయ్య,ఎస్ఈ భాస్కర్,డీఈఈలు,ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.



# కన్నా సార్ అప్పట్లో మీరుచేసిన సహాయం మరువలేనిది

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ గుంటూరు నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో ఆ యూనియన్ జనరల్ బాడీ,కమిటీ సభ్యులు మాజీమంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ ని నగరంపాలెం లోని ఆయన నివాసంలో కలసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు మాట్లాడుతూం 2011లో అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగంలో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు లేవని,కేవలం పారిశుద్య కార్మికులకు మాత్రమే ఉండేవని తెలిపారు.అప్పట్లో మా యూనియన్ తరుపున తమరి దృష్టికి తీసుకురాగా నగరపాలక సంస్థ అప్పటి కమీషనర్ సుధాకర్‌తో చెప్పి ఇంజనీరింగ్ విభాగంలో ఔట్‌సోర్సింగ్ పద్దతిపై విధులు నిర్వహిస్తున్న 760మంది కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు అమలయ్యే విధంగా కృషిచేశారని కన్నా లక్ష్మీనారాయణ కి గుర్తుచేస్తూ మీరు చేసిన సహాయం వలన ఆ ఫలాలు అందుకొంటూ ఇంజనీరింగ్ విభాగం కార్మికుల కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయని పేర్కొన్నారు.అలా మీరు చేసిన సహాయానికి మా యూనియన్ కమిటీ సభ్యులు చందు,కిషోర్,నాగేశ్వరరావు,చందమళ్ళ కుమారి,హెప్సి,ఎస్తేర్,పూజిత,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి

**తుళ్లూరు, జనవరి13, ప్రభాతవార్త:** నూతనంగా నియామకమైన తాడికొండ మార్కెట్ యార్డు కమిటీ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. శుక్రవారం గుంటూరులోని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూతన మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్, సభ్యులు ఎమ్మెల్యే శ్రీదేవిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుందని వాటిని సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందన్నారు. మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ చిమట సాంబశివరావు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించడంలో.. తనను ఎన్నుకున్న ప్రజల కోసం కష్టపడి పనిచేయడంలో ఎమ్మెల్యే శ్రీదేవి ముందువరుసలో ఉన్నారని తెలిపారు. నూతనంగా నియామకమైన కమిటీ తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవికి ధన్యవాదాలు తెలిపారు.



# లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**తుళ్లూరు, జనవరి13, ప్రభాతవార్త:** తాడికొండ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ఓ వైపు ఆరోగ్య శ్రీ పథకంతో ఎందరో పేదలు ఉచిత వైద్య సేవలు పొందుతుంటే, సీఎంఆర్ఎఫ్ కింద మరింత మందికి బాసటగా నిలవడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. అనేకమంది పేద ప్రజలు ఆర్థిక స్థోమత లేక ఆస్పత్రుల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని.. కానీ రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి ప్రజల ప్రాణాలను రక్షిస్తుందన్నారు. నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు.



# 15న 300మంది విద్యార్థులకు రూ.45లక్షల స్కాలర్‌షిప్పులుగా పంపిణీ

**గుంటూరు విద్య, జనవరి 13, ప్రభాతవార్త :** శ్రీ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ గుంటూరు ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో ప్రతిభ ఉండి పేదరికంలో ఉన్న అన్ని సామాజిక వర్గాలకు చెందిన 300మంది విద్యార్థులకు రూ.45లక్షల స్కాలర్‌షిప్ కింద చెక్కుల రూపంలో అందించనున్నట్లు సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కె.బసవపున్నయ్య తెలిపారు.శుక్ర వారం సొసైటీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు.ప్రభుత్వ సహాయం పొందని పేద ప్రతిభ కల్గిన అన్ని సామాజిక వర్గాలకు చెంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కొంతవరకైనా సహాయ పడాలనే సామాజిక దృక్పదంతో 2003వ సంవత్సరంలో శ్రీ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించామన్నారు.అప్పటినుండి ఇప్పటివరకు విద్యార్థులకు ప్రతియేటా స్కాలర్‌షిప్‌లను క్రమం తప్పకుండా అందిస్తూనే ఉన్నామని పేర్కొన్నారు.ఈనెల 15న జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రిన్సిపాల్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఇన్‌కం ట్యాక్స్ భువనేశ్వర్ ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్ హాజరుకానున్నట్లు తెలిపారు.వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు అతిధులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.ఫౌండర్ ఛైర్మన్ జె.వెంకటేశ్వర్లు,అధ్యక్షులు పి.లక్ష్మణరావు, కోశాధికారి డాక్టర వి.ఆర్.పుట్టగుంట తదితరులు సహకారం సొసైటీకి మరువలేనిదని అన్నారు.



# గుంటూరు వార్త



# మన సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు అందించాలి

**బాపట్ల, జనవరి13, ప్రభాతవార్త :** మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణలో జిల్లా యంత్రాంగ సంక్రాంతి సంభరాలను అధికారికంగా నిర్వహించారు.తొలుత ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై జిల్లా కలెక్టర్,జిల్లా సంయుక్త కలెక్టర్‌లను సంప్రదాయ బద్దంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ఊరేగింపుగా వేడుకల ప్రాంగణం వద్దకు అదికారులు తీసుకువెళ్ళారు. సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబించేలా జిల్లా అదికారులంతా తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.హరిదాసుల కచేరి,గంగిరెద్దుల రంకెలు,గాలిపటాల సందడి,చిన్నారుల కేరింతలు,మహిళల కరతాల ధ్వనులతో కలెక్టరేట్ ప్రాగణమంతా మారో మ్రగింది.జిల్లా అధికారులు తమ హోదాలను మరిచి తాడాట అడుతూ అందరిని మైమరిపింపించారు.ఈ తాడాట అడుతున్న జిల్లా అధికారులల్లో ఉత్సాహన్ని నింపుతూ జిల్లా కలెక్టర్ అకస్మాత్తుగా మహిళా అధికారుల బృందం వైపు నిలిచి గెలిపించటం ప్రత్యేకతను సంతరించుకుంది.జిల్లా కలెక్టర్ వియజకృష్ణన్,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ భోగి మంటలు వేశారు.భోగి మంటల చుట్టూ కోలాటం చేస్తున్న మహిళా కళాకారులతో కలిసి కోలాట నృత్యంలోనూ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ నవదాన్యాలను కలెక్టర్,ఎస్పీలు తిరగలితో ఇసిరి కొత్తగా వచ్చిన ధాన్యాన్ని రోకలితో దంచి వేడుకలను అట్టహాసంగా ప్రారంబించారు. మజ్జిగ చిలికి వెన్న తీయడం ,చిన్నారులకు బోగి పండ్లు పోసి ప్రత్యేకంగా దీవించారు .సంప్రదాయ వ్యవసాయ శాఖ ,మెప్మా,మహిళా,శిశుసంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన పొంగలి తయారిని కలెక్టర్‌ప్రారంబించారు.మహిళల కోలాట ప్రదర్శనతో ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది.సంక్రాంతి పండుగ నేపద్యంలో లెమన్‌అండ్‌స్పూన్,తాడాట,బొంగరాల అట,మ్యూజికల్ చైర్స్ అటలతో కలెక్టర్ ప్రాంగనం అనందోత్సాహాలతో నిండిపొయింది.సంక్రాంతి వేడుకల్లో ఉద్యోగులు,మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.సంక్రాంతి పండుగ ప్రజలో సంతోషాన్ని నింపిందన్నారు. మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.అన్నం పెట్టె అన్నదాతను ఎట్టి పరిస్థితుల్లో విస్మరించకూడదన్నారు. ఈ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించటంలో జిల్లా యంత్రాగం చేసిన కృషి అభినందనీయమన్నారు. 15 సంవత్సరాల తరువాత మంచి వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా జరిగిన వేడుల్లో పల్గొనటం ఎంతో సంతోషాన్ని కల్గించిందన్నారు.జిల్లా ప్రజలందరూ సంక్రాంతి పండుగను జిల్లా ప్రజలందరూ అనందంగా జరుపుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో తొలి సారిగా సంక్రాంతి సంభరాలు జరపటం సంతోషదాయకమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ప్రభుత్వ శాఖలన్ని కలిసి వేడుకలను నిర్వహించటం శుభపరినామమ న్నారు.సంక్రాంతి సంభరాలు ప్రజల్లో ఎంతో సంతోషాన్ని నింపాయని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. సంక్రాంతి పండుగ అన్ని కుటుంబాల్లో సిరిసంపదలను తీసుకురా వాలని ఆయనకోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో లక్ష్మిశివజ్యోతి,బాపట్ల చీరాల ఆర్‌డివోలు జి.రవీందర్,సరోజిని, వివిధ శాఖల అదికారులు,కలెక్టరేట్ ఏవో పార్వతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





ఎద్దుల బండి పై ఊరేగింపుగా వెలుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,జెసి కె.శ్రీనివాసులు

# మున్సిపల్ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ సేవలు అమూల్యమైనవి

**: మంత్రి ఆదిమూలపు సురేష్**

**నరసరావుపేట, జనవరి 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మున్సిపల్ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ సేవలు అమూల్యమైనవని మున్సిపల్‌శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఇంజనీర్స్ సంక్షేమ సంఘం 2023 నూతన డైరీని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణతో పాటు సమాజ సేవలోనూ ఇంజనీర్లు తమవంతు పాత్రను పోషిస్తున్నారని అభినందించారు. అదే విధంగా భవన నిర్మాణదారులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ నిబంధనలను తెలియజేసి వారు సక్రమంగా భవనాలు నిర్మించుకునేందుకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సంగం డైరీలో ప్రభుత్వ జీవోలకు సంబంధించి అందించిన సమాచారం ఎంతో విలువైందని తెలియజేశారు. డైరీ రూపకల్పనకు కృషి చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పర్వదినం మున్సిపల్ లైసెన్స్‌డ్ ఇంజనీర్లకు, సంఘం నాయకులు, సభ్యులకు కొత్త వెలుగులు తీసుకురావాలని మంత్రి ఆదిమూలపు సురేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మంత్రి సురేష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మసాని కమలాకరరెడ్డి, మురళీకృష్ణ, చేపూరు శ్రీనివాసకుమార్, కె.విజయరామకృష్ణ, హిదయతుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# కాపు విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

**- తులసీ సీడ్స్ అధినేత తులసీ రామచంద్రప్రభు**

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** కాపు విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండే విధంగా రాణించాలని తులసీ సీడ్స్ అధినేత తులసీ రామచంద్రప్రభు సూచించారు. స్థానిక సాయి దివ్య పంక్షన్ హాలులో శుక్రవారం పేద కాపు విద్యార్థులకు ఉపకారవేతనాలను అందజేశారు. ఈ సందర్భంగా తులసీ రామచంద్రప్రభు మాట్లాడుతూ చదువుల్లో రాణిస్తున్న కాపు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటునందించి వారి చదువులు నిరాటంకంగా సాగేంద్రుకు కాపు సేవా సమితి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అందులో తాను కూడా భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. కాపులు కూడా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదగాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాపు సేవా సమితి అధ్యక్షుడు చందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా నిరుపేద కాపు విద్యార్థుల చదువుల కోసం ఎంతోమంది కాపు పెద్దలు సహకరిస్తున్నారన్నారు. నిరు పేద కాపులకు రిజర్వేషన్లు లేక, ఆర్థిక స్తోమత లేక చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత నిరుపేద కాపు విద్యార్థుల విద్యాభ్యాసానికి వినియోగించే విధంగా ఆలోచన చేయాలన్నారు. తద్వారా మరింతమంది నిరుపేద కాపు విద్యార్థులకు చేయూతనందించవచ్చన్నారు. కార్యక్రమంలో ఐఆర్ఎస్ భల్లా నరేంద్రకుమార్, చందనం శ్రీనివాసరావు, చందు రామారావు, జక్కా శ్రీనివాసరావు, ఉగ్గిరాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



పేద కాపు విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్న తులసీ సీడ్స్ అధినేత, కాపునాయకుడు తులసీ రామచంద్రప్రభు తదితరులు

# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై అవగాహన సంస్థ హర్షం

**గుంటూరు కల్చరల్, జనవరి 13, ప్రభాతవార్త :**

రోడ్లపై సభలు,సమావేశాలు ప్రదర్శనలను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోనెంబర్ 1 ని నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.సిపిఐ కార్యదర్శి రామకృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయగా దానిపై హైకోర్టు విచారించి రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద జీవో సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉందని అవగాహన సంస్థ స్వాగతిస్తుంది.ప్రభుత్వాలు నిర్వహించే ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే అవకాశం లేకుండా,ప్రశ్నించే హక్కు లేకుండా రాజ్యాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన జీవోలు న్యాయసమీక్షకు నిలబడవని ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఈ జీవోను రద్దుచేయాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

**- పాల్గొన్న కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, జనవరి 13 ప్రభాతవార్త :**

వాసవి సేవాసమితి, చిన్ని శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతమయ్యాయి. పోటీలలో విజేతలైన వారికి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారిని ఉద్దేశించి వారు మాట్లాడారు. గత ఏడు సంవత్సరాలుగా ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. సాంప్రదాయాలను గౌరవించుకునేందుకు సంక్రాంతి పండుగ వంటి సందర్భాలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన డాక్టర్ మాధవి, డాక్టర్ సునీతలకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. 13వతేదీ నుండి ప్రారంభమయ్యే వేడుకలు 14,15,16 తేదీలలో నాలుగు రోజుల పాటు స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. ఎటువంటి ప్రవేశ రుసుము లేదన్నారు. పూర్తి ఉచితంగా వీక్షించవచ్చని, ముఖ్యమైన ప్రాంతాల నుండి ఉచిత బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ముందస్తుగా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలను కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మిట్టపల్లి రమేష్, మద్దిరెడ్డి నరసింహారెడ్డి, చీతిరాల గురుపెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి ఆటల పోటీలు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి13, ప్రభాతవార్త:**

వర్సిటీలో క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. కాజా గ్రామానికి చెందిన గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కెరీర్ కౌన్సెలర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు, యూత్ ట్రైనర్ డా॥ఎన్.కాళహస్తి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల యొక్క విశిష్టత, క్రీడల వలన కలిగే లాభాలను యువతకు వివరించారు. కాజా గ్రామయువత అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొని వారిని చైతన్య పరిచారు. అనంతరం క్రికెట్ టీములకు డ్రా తీసి కేక్ కట్‌చేసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు మూడు రోజులు జరుగనున్నాయి. క్రికెట్, బాడ్మింటన్, స్లో సైకిల్, స్లోబైక్, మ్యూజికల్ చైర్, రన్నింగ్, కుండకొట్టుట, క్విజ్ పోటీలను నిర్వహిస్తారు. ఈపోటీలలో గెలిచిన విజేతలకు 15వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహుమతులు అందించనున్నారు.



# అంగన్‌వాడీలో సంక్రాంతి సంబరాలు

**పెదనందిపాడు, జనవరి 13, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా పెదనందిపాడు మండల పరిధిలో శుక్రవారం రావిపాడు, వరగాని,కొత్తూరు అంగన్‌వాడీ సెంటర్లలో ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో మన సంస్కృతులు,సాంప్రదాయాలు మరిచిపోతున్న తరుణంలో ఇలాంటి పండుగలను అంగన్వాడీ స్కూల్లో చిన్నపిల్లల మనస్సుకు హత్తుకునేలా భోగిపళ్ళ పోశారు.గర్భవతులకు వైఎస్సార్ కిట్లు అందించారు.గర్భవతులచే మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జరీనా,అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి,అనిత,సచివాలయ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.



# పందెం రాయుళ్ళ అరెస్టు,నగదు స్వాధీనం

**వట్టిచెరుకూరు, జనవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లేమల్లెపాడు గ్రామంలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోనికి తీసుకున్న ఘటనపై వట్టిచెరుకూరు పోలీస్టేషన్ ఎస్సై కలగయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.లేమల్లెపాడు గ్రామంలో కొందరు కోడిపందాలు ఆడుతున్నారన్న పక్కా సమాచారం అందిందని దర్యాప్తు నిమిత్తం వెళ్ళగా,కొందరు వ్యక్తులు కోడిపందాలు ఆడటం గమనించామని తెలిపారు.ఈ నేపథ్యంలో 9మంది వ్యక్తులను,3పందెం కోళ్ళను,రూ.4490ల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు తెలిపారు.పండుగలను అడ్డం పెట్టుకొని తమ జేబులు ఖాళీ చేసుకోవద్దని ఎస్సై కలగయ్య సూచించారు.

# జనసేనాని నోటిని అదుపులో ఉంచుకోవాలి

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నోటిని అదుపులో ఉంచుకోవాలని, సభ్యత సంస్కారంతో మాట్లాడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డిని అసభ్యంగా, అభ్యంతర కరంగా మాట్లాడడం సబబుకాదన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు.



అలాంటి వ్యక్తిని పవన్ కళ్యాణ్ అసభ్యకరంగా మాట్లాడటం భావ్యం కాదన్నారు. జనసేన తరఫున రెండు చోట్ల పోటీ చేసి ఓటమి చెందిన పవన్ కళ్యాణ్ వైఎస్సార్ గురించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్ర ప్రజానీకం మొత్తం చూస్తున్నారని, పవన్ కళ్యాణ్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని అనుకొంటున్నారన్నారు. పంచె కట్టులోనే రైతు గుర్తుకు వస్తారు. అలాంటి పంచెకట్టు కట్టి వ్యవసాయం దండగ కాదు పండుగ అని చేసి చూపించిన వ్యక్తిని పవన్ కళ్యాణ్ విమర్శించడి అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరున ఏర్పడ్డ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టి కనీ, వినీ ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీ ఇచ్చారన్నారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యక్తి గురించి మాట్లాడే అర్హత పవన్ కళ్యాణ్కు ఉందా? అని ప్రశ్నించారు. 2024లో కూడా ఎంత మంది ఎన్ని పొత్తులు పెట్టుకొన్నా, ఏకమై వచ్చినా మళ్లీ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుసుకొంటే బాగుంటుందన్నారు. ఇకనైనా విమర్శలు చేసేటప్పుడు వ్యక్తుల యొక్క ప్రాధాన్యతను తెలుసుకొని మాట్లాడాలన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు పలువురికి ఆదర్శం

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా, ఆచరణీయంగా నిలిచాయని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మెల్విన్ జోన్స్ జయంతి, సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరి గృహాల్లో ఆనందాన్ని నింపుతుందన్నారు. సంక్రాంతి సందర్భంగా రంగవల్లుల పోటీలలో మహిళలు



పోటీ పడి పాల్గొనడం అభినందనీయమన్నారు. సంక్రాంతి నెల రోజులు మహిళలకు పండుగని చెప్పారు. మహిళలు ప్రతి రోజు వేకువజామునే లేచి ఇంటి ముంగిళ్లలో రంగవల్లులు వేసి, గొబ్బెమ్మలు పెట్టడం ఎన్నో ఏళ్ళ నుంచి వస్తున్న సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు కూడా తెలిసేలా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, కార్యదర్శి యరగళ్ళ వెంకటేశ్వరరావు, కార్యదర్శి బియల్యస్‌రెడ్డి, మేళం కృపానందం, మాటూరి లక్ష్మి, కొమ్మూరు దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుని అరెస్టు

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలోని రామాలయంలో జరిగిన ఛోరీ కేసులో నిందితుడిని శుక్రవారం పొన్నూరురూరల్ పోలీసులు అరెస్టు చేసి, అతని వద్ద నుంచి ఛోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకొన్నట్లు రూరల్ సిఐ ప్రభాకరరావు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను విలేకర్లకు వివరించారు.



పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన వెంపరాల గోపి క్రిష్ట ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేయడం జరిగిందన్నారు. రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్‌కు రాబడిన సమాచారం మేరకు మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు అడ్డ రోడ్డు వద్ద ఛోరీ కేసులో ముద్దాయి అయిన బొడ్డు భారతరత్న అలియాస్ నికిల్ మండల పరిధిలోని జూపూడి గ్రామ నివాసి. ముద్దాయిని అదుపులోకి తీసుకొని మధ్యవర్తుల సమక్షంలో ముద్దాయి ఇంటి వద్ద విచారించి అతని వద్ద నుండి రూ.3వేలు నగదు, వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన బైకు దొంగతనాల కేసుకు సంబంధించి నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు. ముద్దాయి చెడు వ్యవసనాలకు బానిసై, అవసరాలు తీర్చుకొనేందుకు దొంగతనాలకు అలవాటు పడినట్లు చెప్పారు. హుండీ దొంగతనాలు, బైకు దొంగతనాలు తన స్నేహితులతో కలిసి చేస్తున్నట్లు చెప్పారు. ముద్దాయి వద్ద నుండి రూ.3వేలు నగదు, ఒంగోలు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు కాబడిన కేసులో రాయల్ ఎన్‌ఫీల్డ్ థండర్ బ్రైడ్ బైక్, ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హోండా సిబి ట్విస్టర్ బైక్, కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుకు సంబంధించి హోండా సిబి షైన్ బైక్, కొల్లిపర పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హీరో గ్లామర్ బైక్‌లను స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు. ఛోరీ కేసులో పురోగతి సాధించిన రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్‌తోపాటు కానిస్టేబుళ్ళు జెవన్ మల్లేశ్వరరావు, ఎం.కార్తీక్ బాబులను సిఐ అభినందించారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసి రివార్డులకు రికమండ్ చేస్తున్నట్లు చెప్పారు.

# సకాలంలోనే ధాన్యం రైతులకు నగదు

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించుకొన్న రైతులకు అనుకొన్న విధంగా నగదును ఖాతాల్లో జమచేయడం హర్షణీయమని మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్‌పర్సన్ లంకపోతు పిచ్చిరెడ్డి అన్నారు. మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో శుక్రవారం స్థానిక మండల వ్యవసాయాధికార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎడిఎ తిరుమలాదేవి అధ్యక్షత వహించారు. సమావేశంలో



లంకపోతు పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం విక్రయించుకొన్న రైతులకు 21రోజుల్లోపే నగదును ప్రభుత్వం అందజేస్తున్నట్లు చెప్పారు. గోనె సంచులు, కూలి, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం ద్వారా రైతులకు ఇవ్వడం శుభపరిణామమన్నారు.ఎడిఎ తిరుమలాదేవి మాట్లాడుతూ అన్ని రైతు భరోసా కేంద్రాలలో యూరియా, డిఎపి ఎరువులను నిల్వ చేశామని కావాల్సిన రైతులు కొనుగోలు చేసుకొంటే మళ్ళీ వెంట వెంటనే ఎరువులను రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు మాట్లాడారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ఎఈ గుమ్మడి శిరీష, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య మాట్లాడారు.

# చీకటి జీవోలతో గొంతు నొక్కలేరు

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** ప్రభుత్వం చీకటి జీవోలతో ప్రతిపక్షాలు, ప్రజల గొంతు నొక్కలేరన్న విషయాన్ని గుర్తెరగాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధి ములుకుదురు గ్రామంలోని సాయిబాబా మందిరం వద్ద భోగి మంటల కార్యక్రమాన్ని శుక్రవారం వేకువజామున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరేంద్రకుమార్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కక్షసాధింపులకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎవరూ ప్రశ్నించకూడదనే ప్రభుత్వం నల్లచట్టమైన జీవో నెం.1ని తెచ్చిందన్నారు. ఇటీవల ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకొని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడిని కొన్ని వేల మంది పోలీసులతో ఎలా అడ్డుకొన్నారో చూశామని గుర్తు చేశారు. అంటే ఈ ప్రభుత్వం చెప్పింది వినాలని,



లేకపోతే పోలీసులతో మీ భరతం పడతామని హెచ్చరించడమేనన్నారు. ప్రభుత్వం పోలీసులతో, చట్టాలతో ప్రజా వ్యతిరేకతను అణచలేదన్న నిజాన్ని తెలుసుకోవాలన్నారు. సంక్రాంతి అంటే రైతుల పండుగ అని, రైతులు చాలా నష్టపోతున్నప్పటికీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి రైతులు వరిపంటను నష్టపోవడం, రెండవ పంటగా వేసిన మొక్కజొన్న, జొన్న పైరున నష్టపోవడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ రైతులను ఆదుకోవాలనే ధ్యాసకూడా లేకపోవడం చాలా ధారుణమన్నారు. నల్లచట్టాలను రద్దు చేసే వరకు న్యాయపోరాటం చేస్తామని, వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ అహమ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, బొప్పన సుబ్బారావు, మాదల వెంకటేశ్వరరావు, చెన్నుపాటి భాస్కర్, లక్ష్మీనారాయణచౌదరి పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# సంక్షేమ ప్రభుత్వం మాది

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** పేద ప్రజల అభ్యున్నతికి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వం తమ వైఎస్సార్ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని ఆలూరు, కొండముది గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి గడప గడపకు తిరుగుతూ ఆయా కుటుంబాలకు అందిని సంక్షేమాన్ని వివరించారు. అర్హులైనవారుంటే దరఖాస్తు చేసుకొంటే వారి అర్హతను బట్టి పథకాలను అమలు చేస్తామన్నారు. గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అని అడిగి తెలుసుకొన్నారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా పంచాయితీ కార్యదర్శులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్లు తీసేసినట్లు ప్రతిపక్షాలు దుష్ప్రచారం



చేస్తున్నాయని, వారి మాటలను ఎవరూ నమ్మవద్దని కోరారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోకుండా,ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తుంటే ఆయనకు ఎక్కడ పేరు వస్తుందోనన్న భయంతో ప్రతిపక్షాలు దుష్ప్రచారానికి తెరలేపాయన్నారు. విభజకు గురైన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకెళ్ళడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి విద్య అవసరమని నమ్మిన జగన్మోహనరెడ్డి పేద ప్రజలు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలను మనబడి నాడు-నేడు పథకం ద్వారా రూపురేఖలు మార్చారన్నారు. పేద పిల్లలకు కడుపు నిండా తిండి పెడితే చక్కాగా చదువుకొంటారనే ఉద్దేశంతోనే మధ్యాహ్న పథకంలో అనేక మార్పులు తెచ్చి నాణ్యమైన ఆహార పదార్థాలను అందిస్తున్నారన్నారు. జగన్మోహనరెడ్డి పాలనను ఒక్కసారి గమనం చేసుకొని మళ్ళీ వైకాపా ప్రభుత్వానికే అధికారాన్ని ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఇన్‌చార్జి ఈఓపిఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచులు భవనం వంశీరెడ్డి, ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, నాగరాజు, వీరయ్య, నాయకులు రుద్రపాటి ఆదిశేషు, ఆకుల వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి రామకృష్ణ, షేక్ సైఫుల్లా, మహమ్మద్(మామ), వలిబాషా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో సంక్రాంతి సంబరాలు

**పొన్నూరు, జనవరి 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సామూహిక సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. మహిళలు రంగవల్లులు వేశారు. అంగన్‌వాడీ సిబ్బంది వివిధ రకాల పిండి వంటలను తయారు చేసి చిన్నారులకు పంపిణీ చేశారు.



సంక్రాంతి సంబరాలు చిన్నారులను విశేషంగా ఆకట్టుకొన్నాయి. సంక్రాంతి పర్వదినానికి సంబంధించిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.కృష్ణకుమారి, బి.నిర్మల, సుజాత, శారద, ఆయాలు కృష్ణవేణి, వెంకటేశ్వరమ్మ, మల్లేశ్వరి, అన్నమ్మ పాల్గొన్నారు.

# నేడు శ్రీఫణింద్ర విద్యానికేతన్ పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

**మంగళగిరి, జనవరి 13, ప్రభాతవార్త :**

నవులూరు లోని శ్రీ ఫణింద్ర విద్యానికేతన్ ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం శనివారం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకులు భవాని,రామకృష్ణలతో పాటుగా...పూర్వ అధ్యాపకులు,రాష్ట్ర నలుమూలల నుంచి పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు.కార్యక్రమం ఉదయం 9నుండి సాయంత్రం 3గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బత్తుల సాంబశివరావు,షేక్ ఖలీల్,షేక్ ఖాజా,పఠాన్ బాజిఖాన్ లు తెలిపారు.

# ఘనంగా సందె గొబ్బెమ్మల పేరంటం వేడుక

**కొల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరులో వేంచేసియున్న శ్రీ పార్వతి అమ్మవారి దేవస్థాన ఆవరణలో సందె గొబ్బెమ్మల పేరంటం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంక్రాంతి విశిష్టతను, గొబ్బెమ్మల విశిష్టతను తెలియజేస్తూ పాటలు పాడుతూ పార్వతి అమ్మవారికి



ప్రదిక్షణ చేస్తూ గొబ్బెమ్మల చుట్టూ నృత్యం చేశారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైస్కూల్‌ను అభివృద్ధి చేయటం అభినందనీయం

### ఏపి సిఎం ప్రధాన సలహాదారుడు అజయ్ కళ్ళం

**కొల్లిపర,జనవరి 13 ప్రభాతవార్త:**

పూర్వ విద్యార్థులు హైస్కూల్‌ను అభివృద్ధి చేయటం చాలా సంతోషంగా ఉందని ఏపి సిఎం ప్రధాన సలహాదారుడు అజయ్ కళ్ళం పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపి సిఎం ప్రధాన సలహాదారుడు అజయ్ కళ్ళం,జెడ్ పి చైర్మన్ హెనీక్రిష్టినా శిలాఫలకాన్ని ఆవిష్కరించి స్వర్ణోత్సవాల వేడుకలను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయు రాలు అరుణకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అజయ్ కళ్ళం మాట్లాడుతూ స్వర్ణోత్సవాలు జరుపుకోవటం అభినందనీయం అన్నారు.జెడ్‌పీ చైర్మన్ హెనీక్రిష్టినా మాట్లాడుతూ పేద విద్యార్థులు సరైన వసతులు లేక



విద్యను కోల్పోతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్య కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం క్రీడా..ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఏపి సిఎం ప్రధాన సలహాదారుడు అజయ్ కళ్ళం,జెడ్ పి చైర్మన్ హెనీక్రిష్టినా బహుమతులు అందజేసారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ వేమూరు దీనమ్మ,ఎంపీటీసీ సభ్యులు,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### అభివృద్ధి పథకాలలో అగ్రగామి

# రహదారుల పరిస్థితి దుర్భరం

**తెనాలి, జనవరి 13, ప్రభాత వార్త :**

ముఖ్యమంత్రి నడిచిన రోడ్లు నేడు దీనావస్థలో ఉన్నాయి. సంక్షేమ అభివృద్ధి పథకాలలో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా ఉండగా, రహదారుల పరిస్థితి మాత్రం దుర్భరంగా తయారైంది. సాక్షాత్తు రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతంలోని రహదారులు గుంతల మయంగా మారి వాహన చోదకులకు చుక్కలు చూపిస్తున్నాయి. చుండూరు మండలం, శివారు వరకు రోడ్లు ధ్వంసం అయిపోయి చిన్నపాటి వర్షం పడిన ఆ గుంతల్లోనే నీళ్ళు చేరి వాహనదారులు ప్రమాదాల బారీన పడుతున్నారు. అసలు ఈ రోడ్లు చూస్తేనే ప్రజలు హడలిపోతున్నారు. పెదగాదెలవర్రు, వలివేరు, చుండూరు, గ్రామాల మధ్య రోడ్లు దీనావస్థలో ఉండటంతో రాకపోకల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు తమ పనుల నిమిత్తమై మండల కేంద్రానికి వెళ్ళి రావాలన్నా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్సీ రిజర్వుడు స్థానం కావడంతో ఈ నియోజకవర్గ గ్రామాలపై ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలోని అమర్తలూరు నాగేశ్వరరావు, చొప్పర కోటయ్య, ఆళ్ళ అప్పిరెడ్డి, రెబక, చొప్పర మరియమ్మలు శుక్రవారం కొన్ని గ్రామాలను సందర్శించి విలేకరుల ఎదుట తమ ఆవేదన వ్యక్త పరిచారు. ప్రభుత్వ అధికారులు పెద్దలు వెంటనే చొరవ తీసుకుని రహదారులను ఆధునీకరించాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.







# వెయిట్ లిఫ్టింగ్ ఫోటీలలో ఎఎస్ఎన్ విద్యార్థుల ప్రతిభ

**తెనాలి, జనవరి 13, ప్రభాత వార్త :** ఈనెల 12న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర కళాశాలల వెయిట్ లిఫ్టింగ్ ఫోటీలలో తెనాలి ఎఎస్ఎన్ కళాశాల విద్యార్థులు బంగారు, వెండి పథకాలను సాధించారు. ఆకటి రాజా 185కిలోల బరువు నెత్తి రజిత పథకం సాధించగా, ఎం.తిరుపతిరావు 203కిలోల బరువు నెత్తి బంగారు పతాకాన్ని సాధించారు. కోట శంకర్ 200కిలోల బరువు నెత్తి బంగారు పతకం, షేక్ రషీద్ 140కిలోలతో రజితం, రాగాల వరుణ్ 282కిలోలతో బంగారు పతకం, గండికోట సందీప్‌కుమార్, 250కిలోలతో కాంస్య పథకం,



సింగు పిల్ల రమేష్ చంద్ర బెనర్జీ 286కిలోల బరువు నెత్తి బంగారు పతకాన్ని, అంబళ్ళ కోమల కార్తీక్ 225కిలోల బరువు నెత్తి రజిత పతకం, పి.భార్గవరాం 160కిలోలతో బరువనెత్తి రజిత పథకాలు సాధించారని శుక్రవారం వ్యాయామ అధ్యాపకుడు, కోచ్ నల్లక శేషగిరిరావు తెలిపారు. ఏఎస్ఎన్ విద్యార్థులు 2011నుండి ఇప్పటి వరకు ఓవరాల్ టీం, రోలింగ్ ట్రోఫిని కైవసం చేసుకుంటూ వచ్చారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్, తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పథకాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

# సైకో పోవాలి సైకిల్ రావాలి పోస్టర్ ఆవిష్కరణ

**తెనాలి, జనవరి 13, ప్రభాత వార్త :** ఈనెల 18వ తేదిన స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వేమూరు నియోజకవర్గాలలోని అన్ని గ్రామాల్లో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం తెనాలి, వేమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ నాయకులు, బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల, గ్రామాల నాయకులు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విస్తృత స్థాయిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



సైకో పోవాలి, సైకిల్ రావాలి, ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1 కాఫీలను భోగిమంట్లో తగులపెట్టాలన్నారు. గ్రామ పార్టీ అదృక్షులు నుండి సెక్షన్, బూత్, కస్టమర్లు, ఇన్‌చార్జిల వరకు భాగస్వాములు కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులుపై కార్యకర్తలపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లతో పాటు జగన్ దిష్టిబొమ్మలను భోగిమంట్లో కాల్చి వేయాలన్నారు. సైకో పాలన పోవాలి, చంద్రన్న పాలన రావాలి అన్ని ప్లకార్డులను ప్రదర్శించాలని కోరారు. నిర్బంధ పాలనకు తిలోదకాలు ఇచ్చి, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చెప్పిన ఎన్టీఆర్ ఆశయాలు నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు, వేమూరు నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. అనంతరం సైకో పోవాలి, సైకిల్ రావాలి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# డిపాజిటర్లకు కారును బహుకరించిన వేగాస్ 11

**తెనాలి, జనవరి 13, ప్రభాత వార్త :** గత డిసెంబర్‌లో జరిగిన ఫిఫా వరల్డ్ కప్ ఫుడ్ బాల్ ఛాంపియన్ షిప్ సందర్భంగా తమ కంపెనీలో ఆన్‌లైన్‌లో అత్యధికంగా డిపాజిట్లు చేసిన కస్టమర్లను ర్యాంకింగ్ పద్ధతిలో ఎంపిక చేసి సంక్రాంతి పండుగ సందర్భంగా వారికి బహుమతులను ప్రకటించగా వేగాస్ 11 కంపెనీ మొదటి బహుమతిగా రూ.6లక్షలు విలువైన మారుతి సుజికి కారును మధ్యప్రదేశ్‌కు చెందిన సుమన్ భహుర్జి, రెండవ బహుమతిగా లక్ష



రూపాయలను బెంగుళూరుకు చెందిన కృష్ణ, మూడోవ బహుమతిగా రూ.50వేలును అస్సాంకు చెందిన రషీద్ గెలుపొందినట్లు వేగాస్ 11 మార్కెటింగ్ ప్రతినిధులు జాన్ ఆంజనేయులు తెలిపారు. తమ కంపెనీ తరపున గతంలో పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించామని, భవిష్యత్తులో సేవా, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ పరికరాలు ఉన్న చోట గాలిపటాలు ప్రమాదం

**తెనాలి, జనవరి 13, ప్రభాత వార్త :**

విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఒంటి పరికరాలు ఉన్న చోట గాలిపటాలు ఎగురవేయకూడదని, అటువంటి చేష్టలు ప్రాణ ప్రమాదమని తెనాలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి అన్నారు. అవి లేని ఖాళీ ప్రదేశాలలో ఎగురవేసుకోవచ్చని, ఇళ్ళలోని పెద్దలు వారి తల్లిదండ్రులు పిల్లలకు ఈ విషయం చెప్పి వారి సంరక్షణలో ఉంచుకోవాలని ఆయన కోరారు.



# బ్లాకైన కల్వర్టులను క్లీయర్ చేయించిన వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్

**తెనాలి, జనవరి 13, ప్రభాత వార్త :**

పట్టణంలోని వివిధ కూడళ్ళైన గాంధీచౌక్, ఇస్లాంపేట, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ద్వారా వచ్చే మురుగును స్వరాజ్ టాకీసు వద్ద బ్లాక్ అవటంతో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ తన సిబ్బందితో పేరుకొన్న మురుగు, వ్యర్థాలను తొలగించడంతో సాఫీగా మురుగు కల్వర్టు నుండి పారుటకు అవకాశం ఏర్పడింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో



శానిటరీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గురువారం ప్లానింగ్ సిబ్బందితో 7వ వార్డులో పాత ప్రభుత్వ ఆసుప్రతి వద్ద మురుగు కాల్వలపై ఆక్రమించి ట్రాఫిక్‌కు అవరోధంగా ఉన్న దుకాణాలను తొలగించారు.

# ముగ్గులపోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ

**చిలకలూరిపేట, జనవరి13, ప్రభాతవార్త:** పట్టణంలోని సుబ్బయ్యతోట యూత్ మరియు వైసిపి పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్‌వియస్‌సివియస్ గ్రౌండ్‌నందు ముగ్గులపోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొని ముగ్గులను తిలకించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం రాత్రి మంత్రి విడదల రజిని చేతులమీదుగా బహుమతులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్యతోట యూత్ సభ్యులు, వైసిపి పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట, జనవరి13, ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజలకు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. శుక్రవారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రత్యేక పండుగ మన సమాజంలో ఆనందస్ఫూర్తిని పెంపొందించాలని, భోగిమంటల కాంతులు ప్రతి ఒక్కరి జీవితాలలో భోగభాగ్యాలు నింపాలన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను మరువక అందరూ కలిసిమెలిసి సంతోషంగా ఈ పండుగ జరుపుకోవాలని, ఈ ఏడాది అయినా రైతులకు కలసిరావాలని, భోగభాగ్యాలతో రైతు లోగిళ్ల కళకళలాడాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు.

# గణపవరంలో 'ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి' 22వ రోజు కార్యక్రమం

**నాదెండ్ల, జనవరి13, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి 22వ రోజు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. టిడిపి నాయకులు గణపవరం గ్రామంలోని 4వ వార్డులో ఎర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం క్యాలెండర్‌ను పంచిపెట్టారు. ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అసమర్ధ పరిపాలన వలన అన్ని వర్గాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు టిడిపి నాయకులు, 5వ వార్డు ఇన్‌చార్జి షేక్ హుస్సేన్, చుండూరి క్రిష్ణ, దామచర్ల కిషోర్, పోతవరం మాధవ, మునియ్య, లక్ష్మణరాజు, సంజయ రాజు, నెల్లూరిపూర్ణ, కాకుమాను సాయి, రావిపాటి కోటయ్య, గరికపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



**10వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో :-** ప్రజలను నమ్మించి మోసంచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుర్చి ఖాళీచేసే సమయం ఆసన్నమైంది అని టిడిపి మహిళా నేతలు అన్నారు. శుక్రవారం 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, మాజీమంత్రి ప్రత్తిపాటి పిలుపుమేరకు టిడిపి ఆధ్వర్యంలో "ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు ఇంటింటికి తిరుగుతూ ఇదేంఖర్మ క్యాలెండర్‌ను పంచిపెట్టారు. ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొని, జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేవరకు టిడిపి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సమిధలలా మారి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, 10వ వార్డు మహిళ నాయకురాలు షేక్ మస్తాని, షేక్ జరీనా, షేక్ షాజియా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావ్యతిరేక జీవోనెంబర్1 రద్దుచేసేవరకు ఉద్యమం కొనసాగిస్తాం

**: అఖిలపక్ష నేతల తీర్మానం**

**చిలకలూరిపేటటౌన్, జనవరి13, ప్రభాతవార్త:** ప్రజావ్యతిరేక జీవోనెంబర్1ను రద్దుచేసేవరకు ఉద్యమం కొనసాగిస్తామని నియోజకవర్గ అఖిలపక్ష నేతలు తీర్మానం చేశారు. శుక్రవారం స్థానిక నరసరావుపేట సెంటర్‌లో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ అధ్యర్యంలో నియోజకవర్గానికి చెందిన రాజకీయపార్టీలు, స్వచ్ఛందసేవాసంస్ధలు, దళిత, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఎర్పాటుచేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు యం రాధాకృష్ణ కన్వీనర్‌గా వ్యవహరించి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాటాల్డుతూ రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రదేశాలలో సభలు, సమావేశాలు జరపకూడదని తీసుకువచ్చిన చీకటి జోవోను ఉపసంహరించుకునేంతవరకు కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాడుతామని అన్నారు. కందుకూరు, గుంటూరులలో టిడిపి సభలలో మృతిచెందిన 8మంది మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతని తెలియచేశారు. అనుకోకుండా జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం జోవోలు తీసుకురావటాన్ని ఖండించారు. స్ధానిక సమస్యలపై కూడా ఇకనుండి పోరాటం సాగిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియాకార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, రైతు సంఘం అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సిపిఐ నాయకులు బొంతా భగత్‌సింగ్, నాయుడు శివ, ఎస్టీయు నాయకులు పోటు శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జరీనాసుల్తానా, షేక్ అజారుద్దిన్, మురకొండ మల్లిబాబు, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణమూర్తి, సిపిఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, భారతి, జనసేన పార్టీ నాయకులు పెంట్యాల బాలాజి, తోట రాజారమేష్, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, లోక్‌సత్తాపార్టీ నాయకుడు మాదాసు భానుప్రసాద్, వినియోగదారులు హక్కుల పరిరక్షణ ఫోరం పల్నాడు జిల్లా కన్వీనర్ మురికిపూడి ప్రసాద్, జనక్రాంతి పార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్, సమతాసైనిక్‌దళ్ నాయకులు వంజా ముత్తయ్య, సీమాంధ్రసాధన కమిటి కన్వీనర్ షేక్ అల్లాభక్షు, విద్యార్ధి, దళిత, మైనారిటి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్టీజాబితాలో బిసి సామాజిక వర్గీయులను కలిపే ప్రక్రియ విరమించాలి

**: ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీను నాయక్ డిమాండ్**

**చిలకలూరిపేట, జనవరి13, ప్రభాతవార్త:**

ఎస్టీ జాబితాలో బిసి సామాజిక వర్గీయులను కలిపే ప్రక్రియను ప్రభుత్వం విరమించుకోవాలని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ డిమాండ్‌చేశారు. శుక్రవారం నరసరావుపేట సెంటర్‌లోగల ఎపిగిరిజన సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో ఈ మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలను ఎస్టీ సామాజిక వర్గాలలో కలపడం వలన రిజర్వేషన్ల పరంగా ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతందన్నారు. ప్రస్తుతం చదువుకొంటున్న యువత పలు ఇబ్బందులు ఎదుర్కోవాలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికే 52 జీవోను, ఎకసభ్యకమిటిని రద్దు చేయమని రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, రాస్తారోకోలు, ఆందోళనలు ద్వారా తెలియచేస్తున్నారని ఇవేమి పట్టించుకోకుండా మాజీ ఐఎఎస్ శామ్యూల్ ఆనంద్‌కుమార్‌చేత ప్రముఖ దినపత్రికలలో బహిరంగ ప్రకటన ఇప్పించడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే బిసి సామాజిక వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను విరమించుకోవాలని డిమండ్‌చేశారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఆడపడుచులు ప్రభుత్వానికి అండగా నిలవాలి

**నరసరావుపేట, జనవరి 13 ప్రభాతవార్త :** ఆడపడుచుల కోసం తోబుట్టువుగా నిలిచి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్న సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కోటప్పకొండ రోడ్డులోని ఇస్లాంపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రూ.27 వేల కోట్లను గడిచిన మూడేళ్ళ కాలంలో నేరుగా వారి ఖాతాలలో జమ చేసిన ఘనత సిఎం జగన్‌దేనని ఆయన తెలిపారు. గత మూడేళ్ళుగా డ్వాక్రా గ్రూపుల రుణమాఫీ కొరకు రెండు విడతల్లో రూ.14 వేల కోట్లు, మూడవ విడతగా ఈ నెల చివరి వారంలో మరో రూ.7 వేల కోట్లను ప్రభుత్వం ఎకౌంట్‌లలో జమ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా వడ్డీ లేని రుణాలను రెండు వేల కోట్లకు పైగా ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అని చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు. చివరిలో ఎన్నికల కోసం రూ.10 వేలను పసుపు కుంకుమ పేరుతో డ్వాక్రా మహిళలకు ఇచ్చి చంద్రబాబు చేతులు దులుపుకున్నారని, మోసం చేశారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని ఆర్ధిక సమస్యలు ఉన్నా విడతలవారీగా రుణమాఫీ నగదును డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు సిఎం జగన్ అందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా ప్రత్యేకంగా ఆడబిడ్డల కోసం తోడపుట్టిన అన్నలా అమ్మఒడి, జగనన్న తోడు, జగనన్న చేయూత, విద్యాదీవెన, వసతిదీవెన వంటి ఎన్నో పథకాలను అందించారన్నారు. గతంలో పెన్షన్‌లు తీసుకునేందుకు నెలల తరబడి నిరీక్షించి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేసేవారిని తెలిపారు. అయితే అవ్వతాతలు, దివ్యాంగులు, ఇతర పెన్షన్ లబ్దిదారులకు ఠంచన్‌గా 1వతేదీన తలుపుతట్టి మరీ వాలంటీర్లు చేతికి అందిస్తున్నారని వారికి సిఎం జగన్ చేసిన గొప్ప మేలు అని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఇటువంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్‌ను సిఎం చేసుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మ్యాక్సీకేర్ హాస్పటల్ వైద్యులు

**నరసరావుపేట, జనవరి 13 ప్రభాతవార్త :** తెలుగువారికి అతి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను మ్యాక్సీ కేర్ సాయితిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకటరామయ్య, డైరెక్టర్లు డాక్టర్ వై.శ్రీహర్ష, డాక్టర్ వై.శివప్రదీప్‌లు పల్నాడు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మ్యాక్సీ కేర్ సాయితిరుమల హాస్పటల్ నందు అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకుంటూ తమను ఆదరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. అధునాతన సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో అన్ని విభాగాలలో నిష్ణాతులైన వైద్య బృందంతో వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ మన్నె గౌతమ్ ఆధ్వర్యంలో గ్యాస్ట్రో అండ్ లివర్ సమస్యలకు చికిత్సను నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ ఎస్.లక్ష్మిమానస ఆధ్వర్యంలో న్యూరాలజీకి సంబంధించి మెదడు, నరములకు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. డాక్టర్ ఎం.శంకర్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ సేవలను అందిస్తున్నామన్నారు. అదే విధంగా డాక్టర్ ఎస్.రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్‌కు సంబంధించి వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా ఆర్థోపెడిక్, ల్యాప్రోస్కోపి, జనరల్ సర్జరీలకు సంబంధించి డైరెక్టర్లుగా ఉన్న డాక్టర్ వై.శివప్రదీప్, డాక్టర్ వై.శ్రీహర్షల ఆధ్వర్యంలో వైద్యసేవలను అందిస్తున్నట్లు ఛైర్మన్ డాక్టర్ వై.వెంకటరామయ్య తెలియజేశారు. సంక్రాంతి పర్వదినం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు కోరుకున్నారు.

# స్వామి అయ్యప్పస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**రొంపిచర్ల, జనవరి 13 ప్రభాతవార్త :** పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో వేంచేసియున్న శ్రీ అయ్యప్పస్వామి వారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో జరగబోయే తిరువాభరణ మహోత్సవ వివరాలను ఆలయ ఛైర్మన్ కొత్తూరు వెంకటశివ, వేణుగోపాల్‌లు తెలియజేశారు. తిరువాభరణ మహోత్సవంలో భాగంగా తిరువాభరణములకు నవవిధ అభిషేకాలను నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఛైర్మన్ కొత్తూరు గోపి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ ఫణికుమార్, కోశాధికారి ధనుంజయ్, సూర్యనారాయణ, ప్రసాదరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రొంపిచర్లలో మాజీమంత్రి కాసు పర్యటన

**రొంపిచర్ల, జనవరి 13 ప్రభాతవార్త :** రొంపిచర్లలో మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం పర్యటించారు. ఆయనకు గ్రామంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి స్వగృహంలో ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీమంత్రి కాసును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొంపిచర్ల మండలంతో పాటు గ్రామ ప్రజలతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. సరదాగా వారితో గడిపారు. తన పర్యటన రాజకీయాలకు అతీతమైందని పూర్తిగా వ్యక్తిగతమని తెలిపారు. తమ అభిమానుల ఆహ్వానం మేరకే రావడం జరిగిందన్నారు. రొంపిచర్ల గ్రామానికి, తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని కాసు వెంకట కృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో గెల్లి చిన్నకోటిరెడ్డి, గెల్లి శ్రీనివాసరావు, గెల్లి బ్రహ్మారెడ్డి, కూరగంటి శ్రీనివాసరెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పడాల రమణారెడ్డి, లింగారావు పాల్గొన్నారు.



# బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :** బొల్లు రాజేశ్వరి – కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న కె.మేఘనకు ఆర్ధిక సహాయం అందించారు. రూ.20 వేల స్కాలర్‌షిప్‌ను ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పేదరికంలో ఉండి చదువులో రాణిస్తున్న వారికి ఆర్ధిక చేయూతను అందిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు వెంకట కృష్ణారావు, వెంకటేశ్వర్లు, మార్లపాటి రామకృష్ణ, పి.వి.ఏ.ఎల్.వరప్రసాద్ పాల్గొన్నారు.



# పట్టాభిరామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**నకరికల్లు, జనవరి 13 ప్రభాతవార్త :** పట్టాభిరామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలను శుక్రవారం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా కుటుంబసభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవస్థానంలో స్వామివారికి ఊయల ఉత్సవాన్ని వైభవంగా ప్రారంభించారు. సంక్రాంతి ఉత్సవాలు దేవస్థానంలో నెల రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. సీతారాముల అలంకారంలో ఊయల మీద నగర ఊరేగింపును వైభవంగా భక్తుల భజనలు, నృత్యాలతో నిర్వహించారు. నాగసరపు సుబ్బరాయగుప్తాతో పాటు వారి కుటుంబసభ్యులు అనురాధ, రూపేష్‌గుప్తా, లిఖిత, రామ్‌దేవ్, తేజస్వి, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# తమిళనాడు నుంచి గణపవరం గ్రామానికి వచ్చిన శ్రీరాముడు, సీత,లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు

**నాదెండ్ల, జనవరి13, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరంలో నిర్మించిన రామాలయం పనులు దాదాపూగా పూర్తయ్యాయి. గత ఎడాది దేవాదాయ శాఖ అనుమతితో టేకు ధ్వజస్తంభం రావటం జరిగినది. శుక్రవారం తమిళనాడులోని తంజావూరు జిల్లా మహబలిపురం నుండి జాతీయ రహదారిపై భారీ వాహనంలో రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ విగ్రహలతోపాటు కన్యకాపరమేశ్వరి అమ్మవారి విగ్రహం, బలిపీఠాలు తదితర విగ్రహాలు గణపవరం గ్రామం చేరుకున్నాయి. భక్తులు, కమిటిసభ్యులు డిజె శబ్దాలతో, బారీ ఊరేగింపుల మధ్య భక్తిభావంతో వాటిని రామాలయానికి తోడ్కొని వచ్చారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ మే నేలలో విగ్రహ ప్రతిష్ట, జీవధ్వజస్ధంభ కలశ ప్రతిష్ట చినజీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.



# రాష్ట్రస్ధాయి స్కూల్ ఫెడరేషన్ అథ్లెటిక్ పోటీలకు సాదినేని చౌదరయ్య స్కూల్ విద్యార్ధులు ఎంపిక

**చిలకలూరిపేట, జనవరి13, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ విద్యార్ధులు రాష్ట్రస్ధాయి స్కూల్ ఫెడరేషన్ అథెటిక్ పోటీలకు ఎంపిక అయినట్లు డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం నంబూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జిల్లాస్ధాయిలో 14నుంచి 17 సంవత్సరాల వయసుకలిగిన బాలురకు, బాలికలకు స్కూల్‌గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలు జరిగాయన్నారు. పోటీలలో స్కూల్ నుండి అండర్ 14 బాలికల విభాగంలో (షాట్‌పుట్) ఇ హేమసాయి , ప్రధమస్ధానం, ఎండి ఆసియా ద్వితియస్ధానం, బాలుర విభాగంలో పవన్‌నాయక్ ( జావలిన్), అండర్ 17 బాలికల విభాగంలో ఎండి దిల్‌షాద్ (జావలిన్ త్రో) ప్రధమస్ధానం, రూపాలత ద్వితియస్ధానం సాధించినట్లు తెలిపారు. వీరందరూ రాష్ట్రస్ధాయి పోటీలకు ఎంపికఅయినట్లు స్కూల్స్ గేమ్స్ సెక్రటరి ప్రతాపరెడ్డి తెలిపారన్నారు. ఎంపిక అయిన విద్యార్ధిని, విద్యార్ధులను పాఠశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ పీ వీరనారాయణ, డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.



# ఘనంగా లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి13, ప్రభాతవార్త:** చిలకలూరిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని చీరాల రోడ్‌లో ఉన్న బాపూజి వృద్దాశ్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్ధాపకుడు మెల్విన్‌జోన్స్ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి క్లబ్ సభ్యులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్దులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ ఛైర్మన్ నక్కా కోటేశ్వరమ్మ, డిస్ట్రిక్ట్ ఛైర్మన్‌లు పోలిశెట్టి నాగేశ్వరరావు, యక్కల రాజేష్, గవర్నర్ అడ్వైజరి కమిటి సభ్యుడు చుక్కా విన్సెంట్‌పాల్, బాపూజి వృద్దాశ్రమ నిర్వాహకులు మురికిపూడి ప్రసాద్, ఆరాధ్యుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నాటకాలు తెలుగు సాంప్రదాయాలకు ఆనవాళ్ళు

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, జనవరి 13 ప్రభాతవార్త :** నాటకాలు తెలుగు సాంప్రదాయాలకు ఆనవాళ్ళు అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. అభినయ నాటక పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగువారి జీవన విధానంలో కలలకు ముఖ్యపాత్ర ఉంటుందన్నారు. సినిమాలు, సోషల్‌మీడియా, సెల్‌ఫోన్లు వచ్చిన తర్వాత కూడా నాటకాలను ఆదరిస్తున్న ప్రేక్షకులకు అభినందనలు తెలిపారు. అభినయ సంస్థ నాటకరంగాన్ని కాపాడుకునేందుకు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు అభినందించారు. ఫిరంగిపురం మండలంలోని పొనుగుపాడు గ్రామంలో దశాబ్దాలుగా నాటక పోటీలు జరగడం, వాటిని పెద్ద ఎత్తున విజయవంతం చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం అని తెలిపారు. నాటకాల ప్రదర్శనలను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ, నాటకాల ప్రదర్శనలకు తమవంతు చేయూతనిస్తున్న గ్రామస్తులకు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్.బాజీ, తెలుగు మహిళా అధికార ప్రతినిధి గద్దె లక్ష్మి, గ్రామ పెద్దలు, కళాకారులు పాల్గొన్నారు.



# తెరుచుకోని సచివాలయాలు

**తీరుమార్చుకోని అధికారులు**

**గురజాల, జనవరి 13 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పలు సచివాలయాలు నిర్ధేశిత సమయానికి తెరుచుకోవడం లేదు. పలు సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు అధికారుల తీరుతో అల్లాడిపోతున్నారు. సచివాలయ వ్యవస్థ పటిష్టతకు కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో వీటిపై దృష్టిసారించడం లేదనే చెప్పాలి. సమయపాలనపై పలుమార్లు ఉన్నతాధికారులు హెచ్చరించినప్పటికీ సచివాలయ అధికారులు లక్ష్యపెట్టడం లేదనే ఆరోపణలున్నాయి. శుక్రవారం గురజాల పట్టణంలో ఉదయం 11 గంటలైనా సచివాలయం-2 అధికారులు, సిబ్బంది కార్యాలయాన్ని తెరవలేదు. పలు సమస్యల పురిష్కారం వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళ్లిపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# పండుగకు ఊర్లకు వెళ్లే వారు అప్రమత్తంగా వ్యవహరించాలి

**పట్టణ సీఐ బాలకృష్ణ**

**మాచర్ల, జనవరి 13 ప్రభాతవార్త:**
సంక్రాంతి పండుగకు తమ గృహాలకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పట్టణ సీఐ బాలకృష్ణ సూచించారు. ఊర్లకు వెళ్లిన సమయంలో దొంగలు గృహాల్లోకి చొరబడే అవకాశం ఉందన్నారు.

విలువైన వస్తువులు, అభరణాలు గృహాల్లో ఉంచుకోకుండా బ్యాంకుల్లో భద్రపరుచుకుంటే మంచిదన్నారు. గృహానికి లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం వినియోగించుకోవాలన్నారు. దొంగతనాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. బస్సుల్లో ప్రయాణించే వారు విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



# స్పందన అర్జీలు తక్షణమే పరిష్కారం

**కారంపూడి, జనవరి 13 ప్రభాతవార్త:** స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిశీలించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మిర్యాల గ్రామంలో పొలం విషయంలో వచ్చిన అర్జీని గ్రామానికి వెళ్లి పరిష్కరించారు. గ్రామానికి చెందిన జొన్నలగడ్డ గాలయ్య పొలానికి కొందరు వ్యక్తులు సాగునీరు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు ఫిర్యాదు చేశారు.



స్పందించిన ఆయన విచారించి రైతుకు న్యాయం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మిర్యాల గ్రామానికి వెళ్లి రైతు గాలయ్య పొలాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేశారు. గ్రామంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఎలాంటి చిన్న సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**కారంపూడి, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు వారి పండుగ సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో కోడి పందాలు, పేకాట తదితర అంసాఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే సహించేది లేదని సీఐ దార్ల జయకుమార్ శుక్రవారం తెలిపారు. సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండలాలలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు. పండుగను దృష్టిలో పెట్టుకొని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల్లో కోడి పందాలపై నిఘా ఏర్పాటు చేశామన్నారు.



# హైకోర్టు తీర్పు జగన్‌కు చెంపపెట్టు

**డాక్టర్ రామచంద్రారెడ్డి**

**మాచర్ల, జనవరి 13 ప్రభాతవార్త:** జీవో నంబరు 1పై హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి జగన్‌కు చెంపపెట్టు అని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జీవో నంబరు 1ను వెంటనే ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు పండుగ పూట అందించిన నిత్యావసరాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం అందించలేని దారుణ పరిస్థితుల్లో ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జీవీ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు పుల్లారెడ్డి, రాగిడి ప్రతాపబాబు తదితరులు పాల్గొన్నారు.




# ఎలీషాకి ఘనసత్కారం

**తెనాలి, జనవరి 13, ప్రభాత వార్త :** మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళాకారుడు గోవతోటి ఎలీషాను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె.రమేష్, వి.భీమేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, పి.కామేశ్వర రావు, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవ రావు, కె.ఏడుకొండలు, కె.నాగభూషణం, డి.భాస్కర్, బి.మోహన్‌రావు, పి.రవీంద్ర, రత్నకుమార్, ఎం.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండుగకు ముస్తాబైన ముత్యాలమ్మతల్లి ఆలయం

**రాజుపాలెం, జనవరి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనుపాలెం గ్రామంలో నేడు ముత్యాలమ్మతల్లి తిరునాళ్ళ ఎంతో వైభవంగా జరగనుందని గ్రామ సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ శుక్రవారం తెలియజేశారు. తిరునాళ్ళ సందర్భంగా విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు కల్పించినట్లు సర్పంచ్ వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి దంపతులు తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

# చిన్నమక్కెనలో మాటామంతి కార్యక్రమం

**పెదకూరపాడు, జనవరి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నమక్కెన గ్రామంలో తెదేపా తలపెట్టిన మాటామంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న తెదేపా జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమార్‌లు పాల్గొని గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు.



# అమరావతి ఏకైక రాజధాని ప్రకటించే దమ్ము ఉందా

**: మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి**

**బెల్లంకొండ, జనవరి 13 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతిని ప్రకటించే దమ్ము ధైర్యం ఉన్నాయా అని తెలుగుదేశం పార్టీ పెదకూరపాడు ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి 24లో జరిగే శాసనసభ్యుల ఎన్నికల్లో అమరావతి ఏకైక రాజధాని అని చెప్పగలిగే ధైర్యం దమ్ము స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావుకు ఉందా అని కొమ్మాలపాటి శ్రీధర్ సవాల్ విసిరారు. రేపు జరగబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతి అని ప్రకటించే దమ్ము మాకు ఉందని కాదని ధైర్యం నంబూరు శంకరరావుకు ఉందా అని అన్నారు. ఈ సందర్భంగా బెల్లంకొండ పరిధిలోని ఆర్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశం చిట్యాల మాజీ సర్పంచ్ హనుమంతు నాయక్ అధ్యక్షతన జరిగింది. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ సైకో ప్రభుత్వం పోవాలని సైకిల్ ప్రభుత్వం రావాలని కాంక్షించారు. జరిగిన మూడు సంవత్సరాల అభివృద్ధి నాశనం చేసి ప్రభుత్వం ప్రజల మానప్రాణాలతో ఆడుకుందన్నారు. నిజమైన అభివృద్ధి చేసేవారైతే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంతో పాటు జీతాలు ఇచ్చేవారన్నారు. అలాగే రైతులకు రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్రంలో కక్షసాధింపు పరిపాలన చేయడం తప్ప రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశం లేదన్నారు. రైతుల జీవనాడైన పోలవరం ప్రాజెక్ట్‌ను నిర్మాణం చేసి రైతులకు మేలు చేయాల్సిన ప్రభుత్వం రైతులు మేలు మరచి ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియాతో పాటు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించి అభివృద్ధి అన్నది చేయని విధంగా తన మనుగడ సాగిస్తుందన్నారు. అభివృద్ధి అంటే పెదకూరపాడు అనే విధంగా తమ ప్రభుత్వ హయాంలో చేయడం జరిగిందన్నారు. నేడు శాసనసభ్యులు దానిని అభివృద్ధి అంటే మేమే అంటూ వక్రభాషతో ప్రజల ఆస్తిపాసులను, వారి అభివృద్ధికి కేటాయించిన ప్రకృతి వనరులను నిలువెత్తు దోచుకుంటూ ప్రజల మానప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. దమ్ము ధైర్యం ఉంటే పెదకూరపాడు అభివృద్ధి గురించి ఎప్పుడైనా ఎక్కడైనా ఎలాగైనా చర్చకు సిద్ధమని మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులతో పాటు మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్‌షరీఫ్, గంగారంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, అధ్యక్షులు పాల్గొన్నారు.



# స్నేహ బంధం..ఎంత మధురం...

**కొల్లిపర, జనవరి 13 ప్రభాతవార్త:** ఒరేయ్ ఎలా ఉన్నావురా..ఎన్నాళ్లయిందిరా నిన్నుచూసి..కాదు కాదు ఎన్నేళ్ళయిందిరా..ఎప్పుడెప్పుడు నిన్ను కలుద్దామా అని అనుకుంటున్నా..అలా అనుకుంటూనే ఇన్నేళ్ళు గడిపేశా..ఎన్నేళ్లయిందే నిన్ను చూసి గుర్తు పట్టలేకపోయాను తెలుసా..ఏం చేస్తున్నావే ..నిన్ను చూడాలని ఉన్నా..కుటుంబంతో కుదరలేదు..పోనీలే ఇప్పటికైనా ఇలా కలిసాం..నిన్ను చూస్తుంటే కన్నీళ్ళు ఆగటం లేదు..ఎందుకంటే మనం కలిసి ఇప్పటికే 41 ఏళ్ళు అయిపోయిందే..అంటూ ఒకరినొకరు కలుసుకున్నారు..అలింగనాలు..పలకరింపులు..ఆపుకోలేని కన్నీళ్ళు..అంతలోనే నవ్వులు..వయస్సు సుమారు 55 ప్లస్ అయినా 20 ఏళ్ళ ప్రాయంలోకి వచ్చారు.1981-82 సంవత్సరంలో కొల్లిపర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదివిన విద్యార్థులంతా శుక్రవారం తమ పాఠశాలలో 150 మంది పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకున్నారు..ఆ నాటి రోజులను గుర్తుకు చేసుకున్నారు.కాసేపు వయస్సు మరిచి కొట్టుకున్నారు..తిట్టుకున్నారు..కబుర్లతో కాలక్షేపం చేసారు.స్నేహితులను చూసిన ఆనందంలో వయసే మరచిపోయారు...అంతా చిన్న పిల్లలై పోయారు...ఆడారు..పాడారు..పూర్వ విద్యార్థులుఎబ్బయ్యశర్మ,ఆరిమండ బేబి,మునగాల ఉదయ లక్ష్మీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తమను ఇంతచేసిన గురువులైన అల్లం బసివిరెడ్డి,కొల్లి సూరారెడ్డి,చామర్తి సామ్రాజ్యం,నాలాది అరుణకుమారి,కొల్లిపర పిచ్చయశర్మలను ఘనంగా సన్మానం చేసారు..ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు..చూస్తుండగానే సమయం 5 గంటలు అయిపోయిందో..అప్పుడే అయిపోయిందా అంటూ చిన్న నిట్టూర్పు.ఇక నుండి సోషల్ మీడియాలో టచ్‌లో ఉందామంటూ ఒకరి నెంబర్లు మరొకరు షేర్ చేసుకున్నారు..స్నేహితులను విడిచివెళ్లలేక ..ఉండలేక..చివరకు ఆపుకోలేని కన్నీళ్లతో బై..బై..చెప్పుకుంటూ..మళ్లీ కలుద్దాం అనుకుంటూ ఎవరికి వారు మళ్లీ తమ జీవితాల్లోకి వెళ్ళిపోయారు..ఈ కార్యక్రమానికి కొండా హరికృష్ణారెడ్డి,భీమవరపు శ్రీనివాసరెడ్డి,చీదేపూడి సురేష్‌రెడ్డి,కొల్లి రాఘవారెడ్డి,కానాల రామిరెడ్డి,శ్యామల ప్రసాదరెడ్డి,బండి శ్రీనివాసురెడ్డి సారథ్యం వహించారు.



ఫోన్..కలిపింది!స్మార్ట్‌ఫోన్‌కు ఉన్న మహత్యం అంతా ఇంతాకాదు.స్నేహితులను ఒక్కటి చేస్తుంది.పూర్వ విద్యార్థులను కలిపేస్తుంది..ఎంత దూరాన ఉన్నా తనను కలిపేస్తుంది..స్నేహితులు ఎక్కడెక్కడ స్థిరపడ్డారనేది తెలియదు..ఉత్తరాల్లేవ్..ఫోన్‌లు లేవు..జీవితం కొత్త కొత్త స్నేహితులతో సాగిపోతుంది..ఇంత మందిలో నలుగురు పూర్వవిద్యార్థులు...స్నేహితులైన కొందరికి ఒక ఆలోచన వచ్చింది..మన స్నేహితులంతా కలిస్తే బాగుంటుందని..అంతే వెంటనే స్నేహితుల ద్వారా అందరి సమాచారం సేకరించారు.అందరికీ ఒకచోటకలిపి ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.తొలుత పాఠశాలలో ఉన్న శ్రీసరస్వతీదేవి విగ్రహానికిగురువుల చేత పూలమాలలు వేయించారు.సభ అనంతరం జ్ఞాపికలు,సన్మానాలు,సత్కారాలతో కార్యక్రమం ముగిసింది.కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు పూర్వవిద్యార్థులను అభినందించారు.

## నియోజకవర్గ ప్రజలకు బోగి, సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నంబూరి

**క్రోసూరు, జనవరి 13 ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలకు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు శుక్రవారం బోగి, సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. హిందువులు జరుపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు. సంక్రాంతి పర్వదినం అందని జీవితాల్లో వెలుగులు నింపాలని, రైతన్నలు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు.

# రాజకీయాల్లో పవన్ ఒక జోకర్ : మంత్రి అంబటి

**సత్తెనపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :** రాజకీయాల్లో పవన్ ఒక జోకర్ అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రణస్థలిలో జరిగిన యువశక్తి సభలో పవన్‌కళ్యాణ్ మాట్లాడిన మాటలకు స్పందిస్తూ మంత్రి అంబటి శుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కష్టానికి నిష్టూరపడితే అసలు ఎందుకు మొదలెట్టావో అంటూ ఒంటరిగా పోటీ చేయలేకప్పుడు రాజకీయాలు ఎందుకని పరోక్షంగా ఆన్నారు. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేస్తే ఓటమిపాలయ్యావు. ఇలా నీకు రాజకీయ జననమే లేదు మరి వీరమరణం ఎలా సాధ్యం అంటూ విమర్శించారు. ఒంటరిగా వచ్చినా, సమూహంగా వచ్చిన మీకు రాజకీయ మరణం తప్పదని స్పష్టం చేశారు. పవన్‌కళ్యాణ్ మాటలను అర్థం చేసుకొని యువకులు భ్రమలోంచి బయటకు రావాలన్నారు. సమావేశంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రూరల్ పార్టీ కన్వీనర్ రాయపాటి పరుషోత్తమరావు, రాజుపాలెం మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, తోట లక్ష్మీనారాయణ, యువజన నాయకులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా జరిగిన గోదా రంగనాధుల కళ్యాణం

**రాజుపాలెం, జనవరి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా గోదారంగనాధుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు పుణ్య దంపతులు గోదాదేవి కళ్యాణంలో పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ధర్మకర్త పొత్తూరి వెంకట సుబ్బారావు దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా 13 నుండి 15 వరకు ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనలు జరగనున్నాయని తెలిపారు. మొత్తం మీద గోదా రంగనాధుల కళ్యాణం స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా జరిగింది.



# పొడపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

**పెదకూరపాడు, జనవరి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పొడపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంబూరు శంకరరావు పాల్గొని ఇంటింటికి తిరిగి సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ గురించి పలువురు ప్రజలు ప్రస్తావించారు. సమస్య పరిష్కారం దిశగా పని చేయాలని అధికారులకు ఎమ్మెల్యే శంకరరావు సూచించారు. అనంతరం అవ్వతాతలకు పెన్షన్ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మీరయ్య, మాజీ ఎంపిపి ఈదా సాంబిరెడ్డి, సర్పంచ్ కాసరబాద రూపలక్ష్మి, హనుమంతరావు, చాట్ల జోజి తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా కార్యకర్త ముఠామేస్త్రి ఖాశిం మృతికి ఘననివాళి

**క్రోసూరు, జనవరి 13 ప్రభాతవార్త :** క్రోసూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త ముఠామేస్త్రి షేక్.ఖాశిం శుక్రవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న యువ నాయకులు నంబూరు కళ్యాణ్ చక్రవర్తి ఖాశిం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖాశిం మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# మృతుల కుటుంబాలకు యువనేత కళ్యాణ్‌చక్రవర్తి పరామర్శ

**అచ్చంపేట, జనవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వైకాపా నాయకుల కుటుంబాలను శుక్రవారం పెదకూరపాడు నియోజకవర్గ యువనేత నంబూరు కళ్యాణ్‌చక్రవర్తి పరామర్శించారు. తాళ్ళచెరువు గ్రామానికి చెందిన యేరువ కొండారెడ్డి శుక్రవారం మరణించారు. ఆయన భౌతికకాయానిక కళ్యాణ్‌చక్రవర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. అనంతరం కోగంటివారిపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు సుంకర వెంకటరెడ్డి ఇటీవల మృతిచెందారు. వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఇటీవల క్రోసూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు గుండెపోటుతో మృతిచెందారు. వారి స్వగృహానికి వెళ్ళి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తి

**సత్తెనపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :** పట్టణంలోని తాలూకా సెంటర్‌లో ఫ్లెక్సీ బ్యానర్ కడుతూ కత్తి శ్యామ్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. శ్యామ్ మండలంలోని పెదమక్కెన గ్రామానికి చెందిన వ్యక్తి. ప్రమాదంలో గాయపడిన శ్యామ్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నట్లు ఏరియా హాస్పటల్ వైద్యులు తెలియజేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

**సత్తెనపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శుక్రవారం సందర్శించారు. ఇటీవల స్పందన కార్యక్రమంలో ఆసుపత్రి పలు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యపై స్పందించిన కలెక్టర్ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి కంటి ఆపరేషన్ విభాగానికి సంబంధించిన పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైనవాటిని వెంటనే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరం కలెక్టర్ శివశంకర్‌ను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, ఖాజా తదితరులు సత్కరించారు. కార్యక్రమంలో డిసిహెచ్ రంగారావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గొళ్ళపాడులో కోడెల మొబైల్ అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :** నిరుపేదలు ఎక్కడైతే ఉంటారో అక్కడికి మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యువనేత డాక్టర్ కోడెల శివరామ్ నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ శుక్రవారం ముప్పాళ్ళ మండలం గొళ్ళపాడు గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ ఆశయసాధన కోసం నారాచంద్రబాబునాయుడు సంకల్పం కోసం నిరుపేదలు నివసిస్తున్న చోట వారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలో వారి దగ్గరకే వచ్చి ఉచిత భోజనాలు ఏర్పాటు చేసిన తమ అభిమాన నేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలు హర్షణీయమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మూన్నాళ్ళ ముచ్చటగానే మారిన బుచ్చయ్యపాలెం అత్తులూరు రోడ్డు

**పెదకూరపాడు, జనవరి 13 ప్రభాతవార్త :** రోడ్డు వచ్చిందని మురిసిపోయిన మూడు నెలలకే నాణ్యత లోపంతో యధారాజా తథా ప్రజా అన్న చందాన బుచ్చయ్యపాలెం వయా రామాపురం, అత్తులూరు రోడ్డు మోకాళ్ళ లోతు గుంతల మయంగా మారింది. రోడ్డు కింద ఏర్పాటు చేసిన గ్రావెల్ సైతం బయటపడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇలాంటి నాణ్యత లోపంతో ప్రజల కళ్ళ నీళ్ళు తూడ్చేందుకు ఏర్పాటు చేశారని వాహన చోదకులు వాపోతున్నారు. మంచి రోజులు వచ్చాయని మురిసిపోయిన మూడు నెలలకి రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని ఇది ఎవరి లోపం అధికారులదా, నాయకులదా, కాంట్రాక్టర్లదా అని ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణలోపమా క్వాలిటీ కాంట్రోల్ కమిషన్లకు కక్కుర్తి పడి ఇలాంటి రోడ్లకు అనుమతులు ఇస్తున్నారా మరి బిల్లులు ఏ విధంగా చేస్తున్నారో అర్థం కావట్లేదని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మండలంలో ఒక వైపు రోడ్డు లేస్తుంటే మరో వైపు గుంతలు ఏర్పడుతున్న వైనం పెదకూరపాడు మండలంలో నెలకొంది. కాంట్రాక్టర్లు నాణ్యత లోపంతో చేపట్టిన ఈ రోడ్డు మూన్నాళ్ళ మచ్చటగానే కనిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు రోడ్లను ఒక్కసారి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి

**క్రోసూరు, జనవరి 13 ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలకు పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలను శుక్రవారం తెలియజేశారు. సంక్రాంతి పర్వదినాన్ని సాంప్రదాయంగా ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని పండుగలలో సంక్రాంతి పండుగ పెద్ద పండుగ అని అన్నారు. సంక్రాంతి పర్వదినం అందరికి మంచి చేయాలని, రైతన్నలు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

# ప్రమాదాలకు నిలయంగా హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు

**- పట్టించుకోని అధికారులు**

సత్తెనపల్లి, జనవరి 13 ప్రభాతవార్త : పట్టణంలోని జనవాసాల మధ్య తిరిగే ప్రాంతాల్లో ఉన్న హోర్డింగ్‌లకు ఫిట్నెస్ కలిగి ఉన్నట్లేనా..సెంటర్ పోల్స్ మీద ఫ్లెక్సీలు వేస్తున్నా అధికారుల అనుమతులు అక్కర్లేదా...హోర్డింగ్‌లకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకొని, కట్టే వారి సిబ్బంది లేక ఎవరో పని తెలియని వారు పట్టణంలో పలుమార్లు వచ్చి కట్టేటప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. గతంలో సత్తెనపల్లి పట్టణ తాలూకా సెంటర్ వద్ద కోర్టు ముందు భాగంలో, నేడు అదే సంఘటన మరలా అక్కడే జరగడం, అలాగే గార్లపాడు బస్టాండ్ సెంటర్ వద్ద గల పాత గ్రంథాలయం మీద ఎక్కి బ్యానర్లు కడుతుండగా ముందు వైపు గల విద్యుత్ తీగలు తగిలి పక్క బిల్డింగ్ పడిన ఘటనలు మూడు జరిగాయి. గతంలో రోడ్ల మీద ఫ్లెక్సీలు వేసిన వారు రెండు రోజులు మాత్రమే ఉంచాలని, అది కూడా అధికారుల అనుమతి తీసుకోని వేసుకోవాలన్నారు. స్వయానా మా పార్టీకి చెందిన వారివైన తీసేయాలని స్వయానా నియోజకవర్గ ఎమ్మెల్యే అంబటి రాంబాబు అప్పట్లో అధికారులకు సూచించారు. అప్పట్లో హోర్డింగ్‌ల విషయంలో మున్సిపాల్టికి లక్షల్లో రావాల్సిన బకాయి విషయంలో శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకెళ్ళగా వారి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి నోటీసులు జారీ చేసి నగదు కట్టించిన విషయం విదితమే. ఇప్పుడు మాత్రం తూతూమంత్రంగా నామ మాత్రంగా మమ అని పట్టిపట్టనట్లు పట్టణ ప్రణాళిక అధికారులు వదిలేస్తున్నారు. ఇప్పటికైనా ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల విషయంపై మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారులు దృష్టి సారించాలని, ప్రధాన రహదారి పక్కన ఉండే హోర్డింగ్‌ల ఫిట్‌నెస్ పరిశీలించి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రాణాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

3వ పేజీ తరువాయి)

| వరుస సంఖ్య | రి.సర్వే. నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | డోర్ నెం. | విస్తీర్ణం (Sq.ft) | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 42 | గ్రామ కంఠం | గిల్ల బత్తిన వెంకటేశ్వర రావు తండ్రి ముత్యం<br>గిల్లబత్తు లముకేష్ వర్ధన్ | మెరక | 1-86 | 257.636 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | వేప-8, బత్తాయి-1, జామ-3, ఎర్ర చందనం -6 |
| 43 | గ్రామ కంఠం | కోంబత్తిన నరసింహా రావు తండ్రి రామా స్వామి<br>కోంబత్తిన సుధారాణి | మెరక | 1/98 | 270.349 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్,గేట్ , పందిరి టాప్డ్ | మామిడి-1,నిమ్మ-1,జమ-2,కరివేపకు-1 సీతాఫల-3, తాడి-1 |
| 44 | గ్రామ కంఠం | కోంబత్తిన సుధాకర్ తండ్రి నరసింహా రావు | మెరక | 1/99 | 183.602 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లోరింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టెయిర్ కేసు , పోర్టికో , RCC స్లాబ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి | ---- |
| 45 | గ్రామ కంఠం | కోంబత్తిన లాజారు తండ్రి నరసింహా రావు | మెరక | 1-100 | 183.602 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లోరింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టెయిర్ కేసు , పోర్టికో , RCC స్లాబ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి | జామ-2 జామూన్ -2 |
| 46 | గ్రామ కంఠం | పత్ర తిరుపతయ్య తండ్రి వెంకటేష్<br>సరియం బాబురావు | మెరక | 1/93 | 312.188 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లోరింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టెయిర్ కేసు , పోర్టికో , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక ,కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | చింతా , బొప్పాయి -1 |
| 47 | గ్రామ కంఠం | బర్ల దార్లిస్ తండ్రి జోహాన్ | మెరక | 1/94 | 128.737 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్,గేట్ | చింత-1, సుబాబుల్-2 |
| 48 | గ్రామ కంఠం | సరియం ముత్యాలు తండ్రి లక్ష్మయ్య<br>సరియం నాగేశ్వర | మెరక | 1/95 | 489.31 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లోరింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, హవఘ బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టెయిర్ కేసు , పోర్టికో , ACC రూఫ్ టాయిలెట్స్ , సిరామిక్ ఫ్లోరింగ్,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | సీతా ఫలం-4, తాటి -2, జామ-1 , మామిడి-1 |
| 49 | గ్రామ కంఠం | సరియం బోజ్జి తండ్రి ముత్యాలు | మెరక | 1/97 | 489.31 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు ,CC ఫ్లోరింగ్, అటక ,కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్,గేట్ | తాటి-5, జామ-1 |
| 50 | గ్రామ కంఠం | సరియం రామ రావు తండ్రి ముత్యాలు | మెరక | 1/96 | 196.325 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క , కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | ఎర్ర చందనం -2 , తాటి -4,సీతాఫలం-1 |
| 51 | గ్రామ కంఠం | కురిమేల్ల సాయిబు తండ్రి కన్నయ్య<br>కురిమిల్లి కృష్ణవేణి<br>కురిమిల్లి హరిబాబు | మెరక | 1/102 | 321.844 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ , చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | తాటి -4, సుబాబుల్ -2, రేగు -2 , సీతా ఫలం -3, కొబ్బరి-1, మామిడి-1, జామ-3 , నేరేడు-1 |
| 52 | గ్రామ కంఠం | కూరపాటి రాజ శేఖర్ తండ్రి పేతురు | మెరక | 1/105 | 128.737 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్ , గేట్ | జామ-1 |
| 53 | గ్రామ కంఠం | కూరపాటి రాజు తండ్రి పేతురు | మెరక | 1/104 | 275.322 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | తాటి -2, జమాయిల్-2, నారింజ-1 , సుబాబుల్-1 |
| 54 | గ్రామ కంఠం | గంధం ప్రకాశ రావు తండ్రి ఏసుబు<br>గంధం సంతోష్ కుమార్ | మెరక | 1/101 | 241.383 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | జామ-2, ఖర్జూరం -1 |
| 55 | గ్రామ కంఠం | గంధం ఆశీర్వాద తండ్రి అప్పయ్య<br>గంధం సంతోష్ | మెరక | 1/89 | 399.086 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్ , గేట్ , తాటాకు పందిరి | వేప-2, చింత-1, జమాయిల్-70 |
| 56 | గ్రామ కంఠం | తుర్గం బుజ్జి భర్త వెంకయ్య | మెరక | 1-119 | 563.313 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ ,సిరామిక్ ఫ్లోరింగ్, టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి | జామ-2, నిమ్మ-2, రేగి-1, మునగ-1, సుబాబుల్-1 ,బొప్పాయి -1, జీన్నే-1 |
| 57 | గ్రామ కంఠం | తుర్గం చిన్న వెంకటేశ్వర రావు తండ్రి ముత్తయ్య | మెరక | 1-120 | 370.12 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి | తాటి -30 |
| 58 | గ్రామ కంఠం | తుర్గం సంకురమ్మ భర్త ముత్యాలు | మెరక | 1/121 | 112.645 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్ , గేట్ | — |
| 59 | గ్రామ కంఠం | తుర్గం రాజు తండ్రి ముత్యాలు | మెరక | 1/118 | 218.94 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్,అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | తాటి -50 |
| 60 | గ్రామ కంఠం | తుర్గం పాపా రావు తండ్రి వెంకయ్య | మెరక | 1/113 | 170.664 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్,అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | బొప్పాయి-2, సీతాఫలం-1 |
| 61 | గ్రామ కంఠం | తుర్గం దుర్గ రావు తండ్రి వెంకయ్య | మెరక | 1/117 | 376.557 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి | జామ-1,టేకు -1, మామిడి-1, తాటి -2 |
| 62 | గ్రామ కంఠం | తుర్గం వెంకయ్య తండ్రి పాపయ్య | మెరక | 1/130 | 144.83 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | తాటి-2 |
| 63 | గ్రామ కంఠం | తుర్గం వెంకటేశ్వర రావు తండ్రి వెంకయ్య | మెరక | 1/114 | 149.727 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | తాటి-2 |
| 64 | గ్రామ కంఠం | కుర్రం వెంకమ్మ భర్త ముత్యాలు | మెరక | 1/122 | 267.13 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | వేప -1 |
| 65 | గ్రామ కంఠం | కురం గంగ రాజు తండ్రి ముత్యాలు<br>కురం గిరిబాబు<br>కురం దుర్గా ప్రసాద్ | మెరక | 1/123 | 490.946 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , ACC పెనక , డిడక్ట్ గోడ , డిడక్ట్ ఫ్లోర(మడ్ ), మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క , మిద్ది , అటక , పశువుల పాక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | జామ-2 , నిమ్మ-1 , చింత చెట్టు-1 , తాటి-50, ఉసిరి -1 , కొబ్బరి చెట్టు-1 |
| 66 | గ్రామ కంఠం | కారక కన్నయ్య తండ్రి లక్ష్మయ్య | మెరక | 1/112 | 144.83 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | జామ-1 |
| 67 | గ్రామ కంఠం | కరక జోగమ్మ భర్త లక్ష్మయ్య | మెరక | 1/115 | 309.178 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , ACC పెనక , డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లోర (మడ్) , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క , కట్ బోయర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | జీన్నే-1 |
| 68 | గ్రామ కంఠం | కారక నాగేశ్వర రావు తండ్రి లక్ష్మయ్య | మెరక | 1/111 | 402.412 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్,గేట్ | చింత-1, తాటి-1, నిమ్మ-2, సీతా ఫలం-7, జామ-3, బొప్పాయి-5 |
| 69 | గ్రామ కంఠం | చింతం పుల్ల రావు తండ్రి ముత్యాలు | మెరక | 1/116 | 317.107 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు ,ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్,అటక , పశువుల పాక, కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | చింత -1, ఉసిరి -1, నిమ్మ-2, జామ -1 |
| 70 | గ్రామ కంఠం | చింతం భద్రమ్మ భర్త ముత్యాలు | మెరక | 1/110 | 115.864 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , cm ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , ప్లాస్టరింగ్ , కాంపౌండ్ వాల్, గేట్ | సీతా ఫలం -2 |
| 71 | గ్రామ కంఠం | చింతం బాబు రావు తండ్రి ముత్యాలు | మెరక | 1/109 | 336.418 | ACC రూఫ్ టాయిలెట్స్ ,సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | తాటి -7, జామ-1 |
| 72 | గ్రామ కంఠం | చీమల సీతా భర్త నరసింహా రావు | మెరక | 1/107 | 366.999 | ACC రూఫ్ హౌస్ , సెప్టిక్ నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | కొబ్బరి -1, సపోటా-1, సీతా ఫలం-2, జామ-1, మామిడి-1, బాదం -1 |
| 73 | గ్రామ కంఠం | చీమల మంగ రాజు తండ్రి నరసింహా రావు | మెరక | 1/108 | 289.82 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్, టేకుచక్క ,కుప్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, పశువుల పాక | సీతా ఫలం -2 |
| 74 | గ్రామ కంఠం | సోయం మహా లక్ష్మి భర్త లక్ష్మి స్వామి | మెరక | 1/106 | 193.106 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది ,అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | తాటి-10, మామిడి-3 |
| 75 | గ్రామ కంఠం | కురం ముత్యాల రావు తండ్రి లక్ష్మయ్య | మెరక | 1/124 | 218.854 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ తాటాకు పందిరి | జన్నే చెట్టు -1, చింత -1, తాటి-10 |
| 76 | గ్రామ కంఠం | కురం రాంబాబు తండ్రి లక్ష్మయ్య | మెరక | 1/125 | 444.231 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు ,CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి | జన్నే చెట్టు -1, జామ-1, సీతా ఫలం-2, నిమ్మ-1, చింత-1, తాటి-20 |
| 77 | గ్రామ కంఠం | కురం వెంకటేశ్వరులు తండ్రి లక్ష్మయ్య | మెరక | 1/127 | 474.8 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు ,CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , ఫూడ్ గ్రైన్ స్టోరేజ్ | చింత-1, రేగు-1, జామ చెట్టు -2, నిమ్మ-1, తాటి-20 |
| 78 | గ్రామ కంఠం | కారం టులెమ్మ భర్త లక్ష్మయ్య (లేట్) | మెరక | 1/126 | 96.553 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు ,CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | ----- |
| 79 | గ్రామ కంఠం | కురం బుజ్జి తండ్రి రాజులు<br>కురం రత్నకుమారి | మెరక | 1/128 | 357.343 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లోరింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి | నిమ్మ-2, జామ-1, మామిడి -1 |
| 80 | గ్రామ కంఠం | కురం రాజులు తండ్రి రామయ్య | మెరక | 1/129 | 476.329 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి ,ఫూడ్ గ్రైన్ స్టోరేజ్ | నిమ్మ-1, చింత-1, తాటి-50, టేకు-1 |
| 81 | గ్రామ కంఠం | గంధం యేసు రత్నం భర్త నతానిలు | మెరక | 1/132 | 376.557 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి | చింత-1, వేప-1 |
| 82 | గ్రామ కంఠం | గంధం నతానియేలు తండ్రి ముత్తయ్య | మెరక | 1/131 | 354.028 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ , తాటాకు పందిరి | — |
| 83 | గ్రామ కంఠం | గంధం విజయ్ కుమార్ తండ్రి నతానిలు | మెరక | 1/133 | 112.645 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లోరింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | వేప-1, తాటి-2 |
| 84 | గ్రామ కంఠం | విలకాని సీతారాము తండ్రి వెంకటేశ్వరులు | మెరక | 2-106 | 338.043 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక్ నుయ్యి ,ACC పెనక ,డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లోర(మడ్), మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ,ఫ్లోరింగ్,టేకు చక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ , ప్లాస్టరింగ్, గేట్ | మామిడి-2, కొబ్బరి-1, జిన్నే-1, తాటి-2 |

(మిగతా10 వ పేజీలో)

| వరుస సంఖ్య | రి.సర్వే. నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | డోర్ నెం. | విస్తీర్ణం (Sq.ft) | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 85 | గ్రామ కంఠం | మాచర్ల భీమయ్య తండ్రి పోతురాజు | మెరక | 2/130 | 241.49 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | వేప-2, టేకు-4, జామ-3 |
| 86 | గ్రామ కంఠం | కుకట్ల ముత్యం తండ్రి రాములు<br>కూకట్ల మహేశ్<br>కూకట్ల రాణి | మెరక | 2/108 | 360.464 | ACC పెనక డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లో ర్(మడ్), మంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకు చక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్,కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | జామ-2, అరటి-10, నిమ్మ-2, సుబాబుల్-4, బొప్పాయి-2 , మామిడి -1 |
| 87 | గ్రామ కంఠం | కుకట్ల రామ కృష్ణ తండ్రి ముత్యం | మెరక | 2/109 | 503.776 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లో రింగ్, కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో , ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్ , గేట్ ,ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ | ఆపిల్ -2, బత్తా యి2, సుబాబుల్-10, బొప్పాయి-2, ఉరాయి-1, నేరేడు-1, మారేడు-1 |
| 88 | గ్రామ కంఠం | టుర్రి రాజా రావు తండ్రి కృష్ణ | మెరక | 2/110 | 188.359 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్,కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | మామిడి-3, జామ-3 |
| 89 | గ్రామ కంఠం | టుర్రి సుబ్బమ్మ భర్త కృష్ణ | మెరక | 2-111 | 112.645 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | నిమ్మ-1 |
| 90 | గ్రామ కంఠం | కమటం చిట్టిమ్మ భర్త శంకరయ్య | మెరక | 1/77/1 | 347.591 | ACC పెనక , డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లో ర్(మడ్), మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | — |
| 91 | గ్రామ కంఠం | కమటం బాస్కర్ తండ్రి శంకరయ్య | మెరక | 2-127 | 347.591 | ACC పెనక , డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లో ర్(మడ్), మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | జామ-2 |
| 92 | గ్రామ కంఠం | కమటం కిరణ్ తండ్రి శంకరయ్య | మెరక | 2-128 | 347.591 | ACC పెనక , డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లో ర్(మడ్), మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | — |
| 93 | గ్రామ కంఠం | వలపార్ల రవి కుమార్ తండ్రి ముత్యం | మెరక | 2-113 | 247.819 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,.కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | జమాయిల్, నిమ్మ-2 |
| 94 | గ్రామ కంఠం | వలపార్ల కృష్ణ తండ్రి ముత్యం | మెరక | 2/114 | 135.174 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్, టేకు చక్క ,కట్ బోర్డ్స్ , చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్ గేట్ | |
| 95 | గ్రామ కంఠం | పెరుమల్లా నరసింహా రావు తండ్రి వేంకటేశ్వరులు<br>పెరుమాళ్ల శ్రావణి<br>పెరుమాళ్ల అవినాష్ | మెరక | 2/115 | 305.859 | ACC రూఫ్ టోయిలెట్స్ , సెప్టిక నుయ్యి , ACC పెనక , డిడక్ట్ నుయ్యి , డిడక్ట్ ఫ్లో ర(మడ్), మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | మామిడి-3, జామ-3, సపోటా,టేకు -1, సీతా ఫలం-1 |
| 96 | గ్రామ కంఠం | బండి వెంకన్న బాబు తండ్రి రెడ్డియ్య | మెరక | 2/161 | 115.864 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | ---- |
| 97 | గ్రామ కంఠం | బండి రెడ్డియ్య తండ్రి వెంటయ్య | మెరక | 2/190 | 115.864 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక | ఖర్జూరం -1, జామ-1 |
| 98 | గ్రామ కంఠం | దారా మంగమ్మ భర్త గాంగయ్య | మెరక | 2/119 | 135.174 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది ,అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్ ,కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్ గేట్ | జామ-2, బొప్పాయి-2, సుబాబుల్-2. |
| 99 | గ్రామ కంఠం | మధుర కుమారి తండ్రి కోటేశ్వర రావు | మెరక | 2-120 | 135.174 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది ,అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్ ,కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్ గేట్ | వేప-2, తాటి-6, మామిడి-1, జామ-1, బంక నకిర -1 |
| 100 | గ్రామ కంఠం | మాచర్ల హరి బాబు తండ్రి ముత్యం<br>మాచర్ల రాంబాబు తండ్రి హరిబాబు | మెరక | 2/141 | 677.626 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లో రింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ ,పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో , ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్, టేకుచక్క , కట్ బోర్డ్స్ , చక్క మిద్ది ,అటక , ఎక్స్టర్నల్ ఫ్లో రింగ్, పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | జామ-2, మామిడి-2, సుబాబుల్-2 |
| 101 | గ్రామ కంఠం | దార వినీత్ తండ్రి కుమర స్వామి | మెరక | 2/140 | 141.611 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడ, CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | చింత చెట్టు -5, వేప చెట్టు -1 |
| 102 | గ్రామ కంఠం | కాపుల లాలయ్య తండ్రి దేవదానం<br>కాపుల మనేశ్ | మెరక | 2/139 | 378.247 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లో రింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ ,పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో , ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , ACC పెనక , డిడక్ట్ వాల్ , డిడక్ట్ ,ఫ్లో ర్(మడ్), మాంగుళూరు టైల్డ్ , హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కుప్ బోర్డ్స్ , చక్క మిద్ది ,అటక , ఎక్స్టర్నల్ ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | సీతా ఫలం -4, టేకు-3, జామ-2, నిమ్మ-3, కరివేపాకు -1 |
| 103 | గ్రామ కంఠం | చీమల వెంకటేశ్వరులు తండ్రి భీమయ్య | | 4/207 | 112.645 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడలు , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | —— |
| 104 | గ్రామ కంఠం | పెరుమాళ్ళ లక్ష్మి భర్త బాబు | మెరక | 2/150 | 128.737 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | సీతా ఫలం -1 |
| 105 | గ్రామ కంఠం | బద్దె కృష్ణ తండ్రి పుల్లయ్య<br>బద్దె ప్రసన్న కుమార్ | మెరక | 2/149 | 370.228 | ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | సీతా ఫలం -1 |
| 106 | గ్రామ కంఠం | బద్దె ప్రేమ కుమార్ తండ్రి కృష్ణ | మెరక | 2/151 | 116.864 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | బొప్పాయి -2 |
| 107 | గ్రామ కంఠం | మాచర్ల వీర బాబు తండ్రి భీమయ్య<br>మాచర్ల కార్తీక్<br>కాపుల దేవదానం | మెరక | 10-320 | 161.008 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లో రింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ , స్టైయిర్ కేసు ,పోర్టికో , పరపేట వాల్స్ , ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , కాంపౌండ్ ప్లా స్టరింగ్, గేట్ | జామాయిల్ -2, వేప చెట్టు -1, ఖర్జూరం -1, సీతా ఫలం -1 |
| 108 | గ్రామ కంఠం | కాపుల వెంకటేశ్వరులు తండ్రి దేవదనం | మెరక | 2-165 | 415.275 | ACC రూఫ్ టోయిలెట్స్ , సెప్టిక నుయ్యి , మాంగుళూరు టైల్డ్ , హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ ,ఫూడ్ గ్రైన్ స్టోరేజ్ | జామ-2, వేప-1 |
| 109 | గ్రామ కంఠం | బద్దె ఈశ్వరి భర్త నరసయ్య<br>బద్దె కిషోర్ | మెరక | 2/131 | 115.864 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | జామ చెట్టు -1 |
| 110 | గ్రామ కంఠం | వర్క లక్ష్మణ్ తండ్రి బజారు<br>వరక సుమ<br>వరక పవన్ | మెరక | 2/155 | 244.688 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ , ఫ్లో రింగ్, ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో ACC రూఫ్ టాయిలెట్స్ ,సెప్టిక నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది ,అటక , ఎక్స్టర్నల్ ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | మామిడి -2, జామ-1 |
| 111 | గ్రామ కంఠం | వర్క కాంతమ్మ భర్త బజారు | మెరక | 2/156 | 128.737 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ , ఫ్లో రింగ్, ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | —— |
| 112 | గ్రామ కంఠం | వర్కవిశ్వనాదం తండ్రి బజారు | మెరక | 2/157 | 215.689 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ , ఫ్లో రింగ్, కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో , RCC స్లా బ్టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్ ,టేకుచక్క ,చెక్క మిద్ది , అటక ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | —— |
| 113 | గ్రామ కంఠం | వర్క పద్మ భర్త మోహన్ రావు | మెరక | 10/309 | 231.814 | ACC రూఫ్ టోయిలెట్స్ , సెప్టిక నుయ్యి, మాంగుళూరు టైల్డ్ , హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | వేప-1, జామ-1 |
| 114 | గ్రామ కంఠం | వర్క ప్రసాద్ తండ్రి విశ్వనాదం | మెరక | 2/160 | 96.553 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | —— |
| 115 | గ్రామ కంఠం | మనుపల్లి సంపూర్ణ భర్త శివ రామ్ కృష్ణ | మెరక | 2/46 | 86.898 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | ---- |
| 116 | గ్రామ కంఠం | కాపుల హరినాధ్ బాబు తండ్రి దేవదనం | మెరక | 2/132 | 198.919 | AC షీట్ హౌస్ ,టేకుచక్క ,కట్ బోర్డ్స్ , అటక | ---- |
| 117 | | కాపుల దేవధనం తండ్రి కుమార స్వామి | మెరక | 2/132 | 90.116 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | —— |
| 118 | గ్రామ కంఠం | గిల్ల బత్తిన వెంకయ్య తండ్రి బక్కయ్య | మెరక | 2/67 | 186.669 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ ,CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక | నిమ్మ-1, చింత -1, వేప-1 |
| 119 | గ్రామ కంఠం | తేర్ల సాంబశివ రావు తండ్రి లక్ష్మయ్య | మెరక | 1/12 | 193.106 | మాంగుళూరు టైల్డ్ హౌస్ ,సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క, కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది ,అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | సీతా ఫలం -1, తాటి -1, జామ-1 |
| 120 | గ్రామ కంఠం | కురిమెల్ల వెంకటేశ్వర రావు తండ్రి సాయిబు | మెరక | 1/103 | 131.956 | తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ, CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్ , గేట్ | సీతా ఫలం-1 |
| 121 | గ్రామ కంఠం | రాపర్ల శ్రీనివాస రావు తండ్రి రాములు | మెరక | 2/129 | 135.174 | మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకు చక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్,గేట్ | |
| 122 | గ్రామ కంఠం | మాచర్ల పేరమ్మ భర్త భీమయ్య | మెరక | 2-134 | 161.008 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ ఫ్లో రింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ ,పరపేట్ నుయ్యి , సెప్టిక నుయ్యి , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | మామిడి -1, సుబాబుల్ -8 |
| 123 | గ్రామ కంఠం | ముత్యాలమ్మ గుడి | మెరక | ----- | 942.907 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ ,కట్ బోర్డ్స్ , సిరామిక్ , ఫ్లో రింగ్, ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో , RCC స్లా బ్టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , ACC రూఫ్ టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , ACC పెనక ,డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లో ర్(మడ్) , మాంగుళూరు , టైల్డ్ ,హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్,టేకుచక్క ,కట్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్, తాటాకు ఇల్లు , మట్టి గోడలు , ఇటుకల గోడ , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , పశువుల పాక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ ,తాటాకు పందిరి , ఫూడ్ గ్రైన్ స్టోరేజ్ | |
| 124 | గ్రామ కంఠం | యాలమ్మ అమ్మవారి టెంపుల్ | మెరక | ---- | 942.907 | RCC రూఫ్ హౌస్ , కాలమ్స్ , సిరామిక్ , ఫ్లో రింగ్,కట్ బోర్డ్స్ , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, హై బేస్మెంట్ , పరపేట్ వాల్స్ , స్టైయిర్ కేసు , పోర్టికో , RCC స్లా బ్టాయిలెట్స్ , సెప్టిక నుయ్యి , ACC రూఫ్ నుయ్యి , సెప్టిక నుయ్యి , ACC పెనక ,డిడక్ట్ వాల్ , డిడక్ట్ ఫ్లో ర్(మడ్), మాంగుళూరు టైల్డ్ హౌస్ , సిరామిక్ ఫ్లో రింగ్ ,టేకుచక్క ,కుప్ బోర్డ్స్ ,చక్క మిద్ది , అటక , ఎక్స్టర్నల్ఫ్లో రింగ్, తాటాకు ఇల్లు , CM ఇటుకల గోడలు , CC ఫ్లో రింగ్, అటక , పశువుల పాక , గేట్ , తాటాకు పందిరి , ఫూడ్ గ్రైన్ స్టోరేజ్ | |
| 125 | గ్రామ కంఠం | గిల్ల బత్తిన రమేష్ తండ్రి వెంకయ్య | మెరక | 2-68 | 186.669 | తాటాకు ఇల్లు , మట్టివగోడలు , ఇటుకల గోడ CM ఇటుకల గోడ , CC ఫ్లో రింగ్, అటక , కాంపౌండ్ వాల్ , ప్లా స్టరింగ్, గేట్ | -- |

బొగ్గు గనులు , ఇనుప రాయి , పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాములో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

Yours faithfully,
Sd/- C.V. Praveen Adhithya, IAS.,
Special Collector (LA)(FAC),
Polavaram Irrigation Project,
Rajamahendravaram.

# డాడీని చూస్తుంటే పండుగలా ఉంది:

**మెగాస్టార్ చిరంజీవి , మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మోస్ట ఎవైటెడ్ మూవీ వాల్తేరు వీరయ్య..శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సంచనల విజయం సాధించింది.. మైత్రీ మూవీమేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మించారు.. ఈచిత్రానికి అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి అభినందనలు వస్తున్నాయి.. అంతేకాదు ప్రేక్షకులు బ్లాక్ బస్టర్ విజయాన్ని అందించారు. ఈనేపథ్యంలో ఈచిత్రానికి కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేసిన సుస్మిత కొణిదెల మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రంలో చిరంజీవి కాస్ట్యూమ్స్ చాలా కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.. దీని కోసం మీరుచేసిన రీసెర్చ్ ఏంటి?**

ఈ కథ విన్నపుడు కొన్ని ఆలోచనలు వచ్చాయి. దర్శకుడు బాబీ కథ చెబుతున్నపుడు నా ఆలోచనలు చాలా వరకు మ్యాచ్ అయ్యాయి. వాల్తేరు, పోర్ట్, ఫిషర్ మ్యాన్ అని చెప్పగానే ఒక ఇమాజినేషన్ వచ్చింది.. బాబీగారు ముఖ్యంగా చెప్పిన విషయం ఏంటంటే.. మాకు వింటేజ్ చిరంజీవిగారి లుక్ కావాలన్నారు. మేం ఆయన్ని ఎలా చూస్తూ పెరిగామో,, అలా వింటేజ్ గ్యాంగ్ లీడర్, లాంటి లుక్ కావాలని చెప్పారు.. నాన్నగారి సినిమాలన్నీ మాకు తెలుసు . ఎన్నోసార్లు చూశాం.. దీంతో పెద్దగా రీసెర్చ్ చేయాల్సిన అవసరం రాలేదు. అలాగే ఈసినిమాలో రవితేజగారికి, శ్రుతిహాసన్ గారికి వారి వారి డిజైనర్స్ పనిచేశారు. అందరం ఒక మంచి సమన్వయంతో పనిచేశాం.



**మీ డాడీ కాస్ట్యూమ్స్ కోసం ఆయనతో చర్చిసుంటారా?**

తప్పకుండా నాన్నగారితో చర్చిస్తా... అయనకకి ఉన్న అనుభవంతో ఒక సీన్‌లో ఎలా కన్పించాలో ఆయనకే బాగా తెలుసు.. ఇందులో కూడా ఆయన సూచనలు ఇచ్చారు.. లుంగీ డిజైన్, ఎక్కడ ఎలాంటి కళ్లజోడు ఉంటే బావుంటుందనే కొన్ని సూచనలు చేశారు.

**ఇందులో చిరంజీవి లుక్స్ వింటేజ్‌తోపాటు ఇప్పటి ట్రెండ్‌కి తగ్గట్టు ఉన్నాయి.. ఈ విషయం ఏదైనా రీసెర్చ్‌చేశారా?**

వింటేజ్ లుక్ తీసుకురావాలి.. అలా అని ఇది పీరియడ్ సినిమా కాదు కదా.. యువతకు కూడ నచ్చేలా చేయాలి.. ఇపుడున్న ట్రెండ్స్‌పై అవగాహన ఉంటుంది. ఇపుడున్న ట్రెండ్‌ను మిక్స్‌చేస్తూ ఆయనకు నప్పే డిజైన్స్, షర్ట్స్ ప్రత్యేకంగా రూపొందించాం.

**వాల్తేరు వీరయ్యగా నాన్నకు తెరపై చూసినపుడు ఎలా అన్పించింది?**

ఇది నాన్నగారి మోస్ట్ కంఫర్టబుల్ జోన్. చూస్తున్నపుడు అద్భుతంగా అన్పించింది.. ఒక పెద్ద పండగలా అన్పించింది.. నిజానికి ఈ సినిమా షూటింగ్‌కి వెళ్తున్న ప్రతిరోజు ఒక పండగలానే ఉండేది.

**ఇంట్లోవాళ్ల ఫీలింగ్ ఎలా ఉంది?**

అమ్మ లుక్ టెస్ట్ చేసినపుడే ఏది బాగుంటుందో చెప్పేస్తుంది.. అమ్మ ఇన్‌పుట్స్ చాలా ఉంటాయి.. అలాగే ఎలా ఉన్నా చరణ్ తప్పకుండా కాల్ చేస్తాడు.

మీ డాడీ సినిమాలు ఫ్యాన్స్ మధ్యలో కూర్చుని చూస్తున్నపుడు విజల్స్ వేస్తుంటారా?

ఇందులో ఎలాంటి మొహమాటాలు లేవు. ఆయన అభిమానిగా మేం చేసే పనే అది.. ఉదయం నాలుగు గంటలకు టీం అందరితో కలిసి షషోకి వెళ్లాం.. అభిమానులతో పాటు ఈలలు, గోలలు అరుచుకుంటూ వచ్చాం.. (నవ్వుతూ)

**డిజైనర్‌గా ఉంటూనే నిర్మాణంపై దృష్టిపెట్టారు కాదా.. మీ నాన్న సినిమా చేసే ఆలోచనలు ఉన్నాయా?**

నాన్నగారు లాంటి స్టార్‌తో పనిచేయాలని అందరి నిర్మాతలకు ఉంటుంది. అందరి నిర్మాతలకు చెప్పినట్టే నాకు కూడ.. ముందు మంచి కథ తీసుకురా.. వెంటనేచేద్దాం అంటారు

**రంగస్థలంలో చరణ్‌ను మాస్‌గా డిజైన్ చేశారు. ఇపుడు మెగాస్టార్..ఎవరు అద్భుతంగా చేశారని అనుకుంటున్నారు?**

కచ్చితంగా నాన్నగారే. నాన్నగారంత చక్కగా ఈ మాస్‌లుక్‌ని మరొకరు చేయలేరని భావిస్తున్నాను.

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**

భోళాశంకర్ జరుగుతోంది.. అలాగే రెండు వెబ్‌సిరీస్‌లపై వర్క్ చేస్తున్నాం.. అలాగే ఇంకొన్న ప్రాజెక్టులు చర్చలు సాగుతునానయి. శ్రీదేవి శోభన్‌బాబు సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.

# ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు: నందమూరి బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ నటించిన తాజా చిత్రం వీరసింహారెడ్డి.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకగా తెరకెక్కించారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు నిర్మించారు.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ వీరమాస్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. బాలకృష్ణ మాట్లాడుతూ వీరసింహారెడ్డి చిత్రాన్ని ఇంత పెద్ద విజయం చేసిన ప్రేక్షక దేవుళ్లకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. అఖండ తర్వాత అలాంటి మరో సినిమాను ప్రేక్షకులు ఆశిస్తారని, దానికి ధీటుగా ఒక సినిమా ఇవ్వాలనే ప్రయత్నం చేస్తే ఒక మంచి సినిమాను ఇవ్వగలుగు తామనే నమ్మకంతో చాలా రోజుల తర్వాత ఒక మంచి ఫ్యాక్షన్ సినిమా చేద్దామని నేను దర్శకుడు అనుకున్నా మన్నారు.. దీని కోసం వీరసింహారెడ్డి కథను ఎంచుకున్నట్టు తెలిపారు. దీనికి అద్భుతమైన మాటలు సాయిమాధవ్ బుర్రా అందించారన్నారు. తమన్ అద్భుతమైన సంగీతం అందించార న్నారు.. శ్రుతిహాసన్ చాలా చక్కగా నటించిందన్నారు.. అలాగే దునియా విజయ్‌తోపాటు అన్ని పాత్రలుకు నటీనటులు న్యాయం చేశారన్నారు. దర్శకుడు గోపీచంద్ మలినేని అందరి నుంచి ప్రతిభను రాబట్టుకునే సామర్థ్యం ఉన్న దరశకుడు అన్నారు. నా అభిమాని చిత్రాన్ని ఎంతో అద్భుతంగా ఆవిష్కరించటం జరిగిం దన్నారు.. ఈసినిమాకు పనిచేసిన అందిరికీ పేరుపేరున కృతజ్ఞతలు అని అన్నారు. సంక్రాంతి విందు భోజనం లాంటి సినిమా అన్నారు. దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడారు.. నా కెరీర్‌లో ఇన్ని ప్రశంసలు ఎపుడూ రాలేదన్నారు. బాలయ్య బాబును ఎక్స్‌ట్రార్డినరీగా చూపించారని ఫ్యాన్స్ అభినందిస్తు న్నారని అన్నారు. ఒక బ్లాక్‌బస్టర్ సినిమా చేయాలని కంకణం కట్టుకుని చేశానని అన్నారు. మైత్రీ మూవీ మేకరన్న గొప్ప సపోర్ట్ ఇచ్చారన్నారు. బాలయ్యబాబు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ అదీ నా సినిమాకే రావటం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఈచిత్రం పెద్ద హిట్ అవుతుందని ముందే ఊహించామన్నారు. మేం అశించిన దానికంటే పెద్ద బ్లాక్‌బస్టర్‌ను సాధించిందన్నారు. అన్ని చోట్ల బ్రేక్ చేస్తోందని అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు. అన్నిచోట్ల నుంచి రికార్డు బ్రేక్ కలెక్షన్లు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు తమన్, వరలక్ష్మీశరత్‌కుమార్ తదితరులు మాట్లాడారు.






# ఒక బాధ్యతగా చేశా



**ఊహించిన దానికంటే 'వీరసింహారెడ్డి' పెద్ద విజయం: దర్శకుడు గోపీచంద్ మలినేని**

నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం వీరసింహారెడ్డి. మైత్రీమూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసంద ర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే.. చాలా ఆనందంగా ఉంది.. వీరసిం హారెడ్డిని ఒక అవకాశం కంటే ఒక బాధ్యత గా చూశాను.. బాలయ్యగారు అఖం డ అద్భుత విజయం ..అన్‌స్టాపబుల్ షో మాస్, యూత్ ఫ్యామిలీ అనే తేడా లేకుండా అందరిలోకీ వెళ్లిపోయారు. అందరూ కనెక్ట్ అయిపోయారు.. ఇలాంటి సమయంలో నా సినిమా పడటం నా అదృష్టం.. ఇపుడు అందరి హీరోల ఫ్యాన్స్ బాలయ్య బాబు అభిమానులే.. దీన్ని దృష్టిలోపెట్టుకుని ఈ కథను చేశాను.. ఇందులో సర్‌ప్రైజింగ్‌గా సిస్టర్ సెంటిమెంట్ ను కూడ పెట్టాం.. వీరసింహారెడ్డి అద్భు తంగా కనెక్ట్ అయ్యిది.. ఫ్యాన్స్ అందరూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. కథను నమ్మి బలంగా తీసిన చిత్రమిది.. బ్రదర్ సిస్టర్ ఎమోషన్‌ను నిజాయితీగా బలంగా నమ్మి చేస్తామో ప్రేక్షఖులు తప్పకుండా కనెక్ట్ అవుతారనే నమ్మకం ఉండేది. మా నమ్మకం నిజమైంది.. మేం ఊహించిన దానికంటే ఎక్కువ అప్లాజ్ వచ్చింది. సినిమాచూసిన ప్రేక్షకులు కంటతడి పెట్టుకుని ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారంటే చాలా ఎమోషనల్‌గా అన్పించింది.. మేం అనుకున్న ఎమోషన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యింది.. యాంటి సిస్టర్ సెంటిమెంట్ ఉన్న ఆపాత్రని వరలక్ష్మీ ఎక్ట్రార్డనరీగా చేశారు. ఇందులో కథ నుంచే పుట్టిన డైలాగులు ఉన్నాయి.. ఏది వాంటెడ్‌గా పెట్టలేదు.. కథలో అంత సహజంగా ఉన్నాయి కాబట్టే ప్రేక్షకులందరూ ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. వీరసింహారెడ్డిని మరోసారి ఎలివేట్ చేస్తూ పరిచయం చేసే పాత్ర కోసం ఓ పిల్లాడు కావాలి. దీనికి మావాడు సరిగ్గా సరిపోతాడని నాకు తెలుసు (నవ్వుతూ) అలాఇందులోకి మాఅబ్బాయి వచ్చాడు. చక్కగా చేశాడు. బాలకృష్ణగారు ఎక్స్‌ట్రార్డినరీ.. అలా ఎక్స్‌ప్రెషన్స్‌తోఅంత గొప్పగా చేయటం ఆయనకే సాధ్యం..నా అన్ని సినిమాలు తమన్ మ్యూజిక్ డైరెక్టర్.. అతనితో ప్రత్యేక అనుబంధం ఉంది.. నాకెరీర్‌లో బెస్ట్‌ప్రొడ్యూసర్స్ మైత్రీ మూవీస్ మేకర్స్. వాళ్లతో సినిమాలు చేస్తూనే ఉంటాను. నా క్రాక్ మూవీ రిలీజ్ కాకముందే నవీన్‌గారు మాసినిమాచేయాలని చెప్పారు. క్రాక్ సినిమాకి ముందే నన్నుఫిక్స్ చేసుకున్నారు. నా మీద వాళ్లకి ఉన్న నమ్మకం ఇది. అంత గొప్ప అనుబంధం వారితో ఉంది.. అద్భుతమైన నిర్మాతలు రెండు పెద్దసినిమాలను చేస్తున్నప్పటికీ ఎంతో బ్యాలెనన్స్‌గా రిలీజ్ చేయటం మామూలు విషయం కాదు.. రియల్లీ హ్యాట్సఫ్. ప్రస్తుతం వీరసింహారెడ్డి సక్సెస్‌ను ఒక ఫ్యాన్‌గా ఎంజాయ్ చేస్తున్నా.




# 'సితార' లో విజయ్ దేవరకొండ చిత్రం

స్టార్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న విడి 12 కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్ చేతులు కలిపాయి. యువసంచలనం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్ ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి ఓ చిత్రాన్ని రూపొందించనుంది.. విజయ్ కెరీర్‌లో 12వసినిమాగా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్.నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో గౌతమ్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ జెర్సీ చిత్రం కోసం జతకట్టారు. జాతీయ అవార్డు విన్నింగ్ స్పోర్ట్స్ డ్రామా హిట్ అయిన సంగతి తెలిసిందే.. కాగా తెలుగు







హిందీ పరిశ్రమల్లో ప్రతిభగల దర్శకుడిగా గౌతమ్ తిన్ననూరి నిరూపించుకున్నారు. అందరి అంచనాలకు అనుగుణంగా ఈచిత్రాన్ని అందిస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఇది భూమి బద్దలైపోయేది.. అత్యంత భారీగా ఉంటుందని తాము చెప్పట్లేదని, కానీ అద్భు తమైన విషయం అని మాత్రం చెప్పగలమని నిర్మాత నాగవంశీ అన్నా రు. విజయ్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తొలిసారిగా చిత్రం చేయటంపై అందరి లో ఆసక్తి నెలకొంది. నటీనటులు ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# శ్రుతిపాత్రలో తమని తాము చూసుకుంటారు



సంక్రాంతికి కుటుంబ కథాచిత్రంగా రాబోతోంది. కళ్యాణం కమనీయం.. కొత్తగా పెళ్లయిన జంట మధ్య సాగే ఈ న్యూఏజ్ ఫ్యామిలీ డ్రామాలో సంతోష్ శోభన్, ప్రియా భవానీ జంటగా నటిస్తున్నారు.. యూవి కాన్సెప్ట్స్ నిర్మించిన ఈచిత్రంతో అనిల్‌కుమార్ ఆళ్లను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. తన తొలి తెలుగు సినిమా సంక్రాంతికి విడుదల కానుండటంతో ప్రియా భవానీ మీడియాతో మాట్లాడింది. తమిళ్‌లోచాలా సినిమాలు చేశాను.. యూవీ లాంటి పెద్ద బ్యానర్‌తో తెలుగులోలాంచ్ కావటం చాలా సంతోషంగా ఉంది.. నిజజీవితానికి దగ్గరగా హృద్యంగా ఉండే చిత్రంటే నాకు చాలా ఇష్టం.. అలాంటి ఒక మంచి కథతో తెరకెక్కింది. ఒక మంచి టీమ్‌తోపని చేసినందుకు ఆనందంగా ఉంది. పనిలేని భర్త శివ, ఉద్యోగానికెళ్లే భార్య శ్రుతి..ఇద్దరి మధ్య చుట్టూ ఉన్న వాళ్ల మాటలు, అభిప్రాయాల వల్ల మొదలైన ఒక సమస్య ఎంత దూరం వెళ్లింది అన్నదే సినిమా .. శ్రుతిపాత్రకి నాకు దాదాపు 90శాతం పోలికలున్నాయి.. అలా ఆ పాత్ర పోషించ టంలో నాకు పెద్దగా కష్టపడాల్సిన అవసరం రాలేదు. ఈఏడాదిలో నాగచైతన్యతో దూత, సత్యదేవ్ 26వ చిత్రంలో నటించనున్నాను. కొత్త కథలు వింటున్నాను.

# నాని 'దసరా' షూటింగ్ కంప్లీట్



నాచురల్ స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం దసరా.. మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసినిమా ప్రమోషన్ మెటీరియల్‌కు మంచి ఆదరణ వస్తోంది. ముఖ్యంగా ధూమ్ ధామ్ పాటకు అద్భుత మైన స్పందన వచ్చింది.. తాజాగా సినిమా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తయింది. ప్రస్తు తం ఈచిత్రానికి సంబంధించిన పోస్ట్‌ప్రొ డక్షన్ పనులు జరుగుతునానయి.. ఈసినిమాలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటిస్తోంది.. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈసినిమాతో శ్రీకాంత్‌ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.



**న్యూఈవెంట్ లుక్:** హైదరాబాద్ ఎఎస్‌రావ్ నగర్‌లో 'ఎస్‌విసి సినిమాస్' ప్రారంభోత్సవంలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు కుమార్తె హన్షితారెడ్డి, నిర్మాత శిరీష్ తనయుడు ఆశిష్‌రెడ్డి, అంకితారెడ్డి

# వరల్డ్ హాకీ మెగాటోర్నీలో భారత్ బోణీ



## స్పెయిన్‌పై 2:0 గోల్స్‌తో విక్టరీ

**భువనేశ్వర్:** హాకీ ప్రపంచకప్‌లో భారత జట్టు బోణీచేసింది. స్వదేశంలో జరుగుతున్న మెగా టోర్నీలో బోణీకొట్టింది. గ్రూప్ డిలో భాగంగా శుక్రవారం జరిగిన పోరులో భారత్ 2:0గోల్స్ తేడాతో స్పెయిన్‌పై జయభేరిమోగించింది. 60 నిమిషాల ఆటలోభారత్‌పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. భారత్ తరపున అమిత్‌రోహిదాస్ 12వ నిమిషంలోను, హార్ధిక్‌సింగ్ 26వ నిమిషంలోను చెరోగోల్‌చేసారు. భారత గోల్‌కీపర్ కృష్ణపాఠక్ మూడు సార్లుప్రత్యర్థిని గోల్‌చేయనీయకుండా అడ్డుకున్నాడు. ఈమ్యాచ్‌లో గెలిచిన భారత ఖాతాలో మూడు పాయింట్లుచేరాయి. భారత్ తర్వాతమ్యాచ్‌ను ఈనెల 15న ఇంగ్లండ్‌తో ఆడనుంది.

ఆట ఆరంభంనుంచే భారత్ అదరగొట్టింది. బంతిని ఎక్కువసేపు తన నియంత్రణలోనే ఉంచుకుంటూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. తొలి క్వార్టర్‌లో లభించినపెనాల్టీకార్నర్‌ను గోల్‌గామిలిచిన రోహిదాస్ భారత గోల్స్ ఖాతా తెరిచాడు. రెండోక్వార్టర్‌లో హార్థిక్‌ఫీల్డ్‌గోల్‌తో భారత్ ఆధిక్యం మరింత పెరిగింది. చివరి రెండు క్వార్టర్స్‌లో గోల్స్‌కోసం స్పెయిన్‌చేసిన ప్రయత్నాలను భారత డిఫెన్స్ అడ్డుకుంది. ఇకగ్రూప్‌డిలోనే జరిగినమరోపోరులో ఇంగ్లండ్ 5:0గోల్స్‌తేడాతో వేల్స్‌పైనెగ్గింది. ఇంగ్లండ్ తరపున లియామ్ 27వ, 37వ నిమిషాల్లో రెండు గోల్స్‌చేసాడు. పార్క్ నికోలస్ ఒకటవ నిమిషం రూపర్‌ఫిల్ 41వ నిమిషంలోను, నికోలస్ 57వ నిమిషంలో చెరొకగోల్‌చేసారు. ఇకగ్రూప్‌ఎలో కూడా రెండు మ్యాచ్‌లు జరిగాయి. తొలిమ్యాచ్‌లో అర్జెంటీనా 1:0గోల్‌తేడాతో దక్షిణాఫ్రికాపై నెగ్గింది.

అర్జెంటీనా తరపున కసెల్లా 42వ నిమిషంలో గోల్‌చేసి తన జట్టును గెలిపించాడు. ఇదేగ్రూపులో జరిగినమరో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8:0 గోల్స్ తేడాతో ఫ్రాన్స్‌పై జయభేరి మోగించింది. ఆస్ట్రేలియా తరపున జెరెమి 26వ, 28వ, 38వ నిమిషాల్లోక్రెయిగ్‌టామ్ 8వ, 31వ, 44వ నిమిషాల్లో మూడు గోల్స్‌చొప్పునచేసి హ్యాట్రిక్‌సాధించారు. ఫ్లెయిన్ 26వ నిమిషంలోను టామ్ 53వ నిమిషంలోనూ చెరొకగోల్‌చేసారు.





## టెన్నిస్‌కు సానియా మీర్జా గుడ్‌బై!

**హైదరాబాద్:** భారత స్టార్ టెన్నిస్‌క్రీడాకారిణి సానియా మీర్జా త్వరలో తాను టెన్నిస్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించింది. శుక్రవారం తన ట్విట్టర్‌ఖాతాలో రిటైర్మెంట్‌పై ఉద్వేగభరితంగా పోస్టు చేసింది. ఆస్ట్రేలియన్ ఓపెన్, దుబాయ్ ఓపెన్ తర్వాత ఆటకు వీడ్కోలు పలకనున్నట్లు వెల్లడించారు. ఈ టోర్నీలు తనకు చివరివని మూడుపేజీల నోట్‌ను ట్వీట్‌కు జతచేసింది. ఫిబ్రవరిలో దుబాయ్ వేదికగా జరిగే ప్రపంచ టెన్నిస్ అసోసియేషన్ 1000వ టోర్నీతో తాను కెరీర్‌ను ముగించనున్నట్లు సానియా ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది. 36 ఏళ్ల సానియా కొత్త ఏడాదిలోముందుగా ఆస్ట్రేలియా ఓపెన్ ఆడేందుకు సిద్ధం అవుతోంది. అందులో కజకిస్థాన్‌క్రీడాకారిణి అనా డనిలినాతోకలిసి ఆమె మహిళల డబుల్స్‌లో పోటీపడనుంది. ఇదే ఆమెకు చివరి గ్రాండ్‌స్లామ్ కానున్నది. టోర్నీ తర్వాత దుబాయ్‌లో ఆమె కెరీర్‌లో చిట్టచివరిటోర్నీ ఆడనుంది. గత ఏడాది యుఎస్ ఓపెన్ ఆడి ఆటకు గుడ్‌బై చెప్పాలనుకున్న సానియాకు గాయం అడ్డంకిగా మారింది. అందుకే రిటైర్మెంట్‌ను వాయిదావేసుకుంది. తన ఆటతీరుతో భారత టెన్నిస్ ముఖచిత్రాన్నే మార్చేసింది. ఎంతోమంది యువతులకు ఆదర్శంగా నిలిచింది. టెన్నిస్‌కోర్టులో అడుగుపెట్టేలా స్ఫూర్తినిచ్చింది. భారత్‌కు లెక్కలేనన్ని టైటిల్స్ అందించింది. అంతర్జాతీయ వేదికలపై భారత మూడురంగుల జెండా రెపరెపలాడేలా చేసింది. 30 ఏళ్లుగ ఆసుదీర్ఘంగా సాగిన తన టెన్నిస్‌ప్రస్థానానికి ఇక సెలవు అంటూ ముగింపుపలికింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆడేందుకు అక్కడికి చేరుకున్న సానియా మీర్జా ఇక అదే చివరి టోర్నీ అని ప్రకటించింది. లైఫ్ అప్‌డేట్ అంటూ ట్విట్టర్‌లో ఎమోషనల్ పోస్టుచేసింది. 30 ఏళ్లకిందట ఆరేళ్ల ఓచిన్నారి తన తల్లితోకలిసి హైదరాబాద్ నిజామ్‌క్లబ్‌లో టెన్నిస్ కోర్టుకువెళ్లింది. చిన్నవయసు కావడంతో అక్కడ కోచ్ తనే నేర్చుకుంటుంది అన్నారు. నాటినుంచి ప్రారంభించినపోరాటం ఎన్నో ఒడిదొడుకులు కష్టాలను ఓర్చుకుంటూ గ్రాండ్ స్లామ్‌టోర్నీ ఆడేందుకు డేర్‌చేసామని భారత్‌తరపున ఎన్నో అత్యున్నత వేదికలపై ఆడే అవకాశం రావడం ఎంతో గర్వకారణమని సానియా తన ట్వీట్‌లోపేర్కొంది.

## హాకీ ట్రోఫీపైనా పాక్ కుట్రలు!



### భారత్ అల్టిమేటమ్‌తో చివరకు మార్పులు

**న్యూఢిల్లీ:** కాశ్మీర్‌కోసం పాకిస్థాన్ 1947నుంచి కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. యుద్ధంచేసినా ఓడిపోవడంతో భారత్‌ను నేరుగా ఎదుర్కొనలేదని గ్రహించినపాక్‌ఉగ్రవాదులకు చేయూతనిస్తోంది. ఈసారి హాకీ వరల్డ్‌కప్‌కు ఒడిశా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. హాకీ ప్రపంచకప్ నిర్వహించాలనే ఐడియా పాకిస్థాన్ ఎయిర్‌చీఫ్ మార్షల్ పాకిస్థాన్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడు నూర్‌ఖాన్‌ది. ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేసన్‌ముందు ఆయన ప్రతిపాదిస్తే సానుకూలంగా స్పందించింది. 1971లో తొలి హాకీ వరల్డ్‌కప్‌ను నిర్వహించగా బషీర్‌మోజిద్ అనే డిజైనర్‌తోపాటు పాకిస్థాన్ సైన్యంలోని ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ కార్ప్స్ సభ్యులు వరల్డ్‌కప్‌ట్రోఫీకి రూపకల్పనచేసారు. ట్రోఫీపైన గ్లోబ్, దానిపై బాల్, హాకీ స్టిక్ ఉండేలా డిజైన్‌చేసారు. ఈ ట్రోఫీపై ఉంచిన గ్లోబ్‌లో కాశ్మీర్‌ను పాకిస్థాన్‌లోభాగంగాచూపించారు. హాకీ ఫెడరేషన్ ప్రధాన కార్యాలయం బెల్జియంరాజధాని బ్రస్సెల్స్‌లో ఉండేది. 1971 మార్చి చ27న బెల్జియంలోని పాకిస్థాన్ అంబాసిడర్ మసూద్ ఈ ట్రోఫీని ఆవిష్కరించారు. అయితే 2016లో అధ్యక్షుడుగా వచ్చిన నరిందర్‌బాత్రా ట్రోఫీలో మార్పులుచేయాలనిసూచించారు. లేనిపక్షంలో భారత్‌లోనిర్వహించే హాకీ వరల్డ్‌కప్‌లో ఈ ట్రోఫీని ప్రదర్శించేదిలేదన్నారు. ఇక 2018లో ఒడిశాలోనిర్వహించిన హాకీ ప్రపంచకప్‌లో బెల్జియం విజేతగా వచ్చింది. ప్రపంచకప్‌ట్రోఫీపైఉద్దేశ్యపూర్వకంగానే మ్యాప్‌ను తప్పుగాచూపించి కశ్మీర్‌తమదేనని పాకిస్థాన్ కుట్రలుచేసింది. ఇపుడు ఇదే హాకీ టోర్నీకి భారత్‌లోని ఒడిశాప్రభుత్వం ఎంతోమద్దతిస్తోంది. మెగా టోర్నీకి ఆరాష్ట్రమే వరుసగా రెండోసారి ఆతిథ్యం ఇస్తోంది. ప్రపంచకప్ ప్రారంబానికిముందు దేశంలోని 13 రాష్ట్రాలు, ఒడిశాలోని 30 జిల్లాల్లో హాకీ వరల్డ్‌కప్‌ట్రోఫీ సగర్వంగాప్రయాణించి తిరిగిరూర్కెలాచేరుకుంది.

## ఉమన్ ఐపిఎల్ బిడ్లకు ఎనిమిది ఫ్రాంచైజీలు

### పదినగరాల్లో ఐపిఎల్ మ్యాచ్‌లు



**న్యూఢిల్లీ:** పురుషుల ఐపిఎల్‌ఫ్రాంచైజీలు పదింటిలో ఎనిమిది ఫ్రాంచైజీలు ఈసారి మహిళల ఐపిఎల్‌టోర్నీలో క్రికెటర్లను కొనుగోలుచేసుకునేందుకు ఆసక్తితో ఉన్నాయి. బిసిసిఐకూడా ఫ్రాంచైజీల జాబితాతోపాటు టోర్నీ నిర్వహించే నగరాలను కూడా ఈనెల 25వ తేదీ ప్రకటించనుంది. ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, ఢిల్లీకేపిటల్స్, డిఫెండింగ్ ఐపిఎల్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్ ఇప్పటికే ఐపిఎల్ ఫ్రాంచూజీకోసం తమ బిడ్లను దాఖలుచేసాయి. మిగిలిన రెండు ఐపిఎల్ ఫ్రాంచైజీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నోసూపర్ జెయింట్స్ తాము బిడ్లు దాఖలుచేసేదీ లేనిదే ఖరారు చేయలేదు. అలాగే వారు టెండరు పత్రాలు కొన్నదీ లేనిదీ కూడా తెలియరాలేదు. ఐదు టీమ్‌లతో మహిళా ఐపిఎల్‌లో ఏఏ ఫ్రాంచైజీలు వస్తాయో అన్నది ఇపుడు ఉత్కంఠగా మారింది. బిసిసిఐ ఈనెల 3వ తేదీనుంచే బిడ్లను విక్రయించింది. ఆసక్తి ఉన్న బిడ్డర్లు 13వరకూ దరఖాస్తుచేసుకోవచ్చు. ఈనెల 23న తుదిగడువుగా బిసిసిఐప్రకటించింది. ముంబై కేంద్రంగా ఉన్న లా సంస్థ ఆర్గస్‌భాగస్వామిగా బిసిసిఐ వాటిని పరిశీలనచేసునంది. మొత్తం పది భారతీయ నగరాలను ఎంపికచేస్తోంది. ఇప్పటివరకూ ఎలాంటి బేస్‌ధరలనుప్రకటించలేదు. పదేళ్లకాలానికిగాను బిడ్లను ఆహ్వానించింది. తొలి విడతగా మొట్టమొదటిసారి జరిగే ఉమన్ ఐపిఎల్ మార్చి ఐదునుంచి ప్రారంభించి మార్చి 23వ తేదీనాటికి ముగుస్తుందని బిసిసిఐ వర్గాల భోగట్టా.

## భారత్ వర్సెస్ కివీస్ తొలివన్డేకు అందుబాటులోకి హెచ్‌సిఎ టిక్కెట్లు




**హైదరాబాద్:** నగరంలోని ఉప్పల్‌స్టేడియం వేదికగా ఈనెల 18వ తేదీ భారత న్యూజిలాండ్‌మధ్య తొలివన్డే జరగనున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తొలి వన్డేకు సంబంధించిన టికెట్లనుహైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్ పేటిఎంలో అందుబాటులోకి తెచ్చింది. మొత్తం 29వేల టికెట్లను ఆన్‌లైన్‌లో విక్రయించనున్నట్లు హెచ్‌సిఎ ప్రకటనలో వెల్లడించింది. తొలిరోజు 13వ తేదీ కేవలం ఆరువేల టికెట్స్ మాత్రమే అందుబాటులో ఉంచిన హెచ్‌సిఎ ఈనెల 16వరకూ ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్‌చేసుకోవచ్చని చెప్పింది. ఇక ఆన్‌లైన్‌లో టికెట్ బుక్‌చేసుకున్నవారు క్యూఆర్‌కోడ్‌చూపించి ఎల్బీ, గచ్చిబౌలి స్టేడియాల్లో స్వయంగా వెళ్లి టికెట్లు తీసుకోవాలని హెచ్‌సిఎ అధికారులు తెలిపారు. కాగా ప్రత్యక్షంగా టికెట్లు ఈనెల 15నుంచి 18వ తేదీవరకూ అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. గత ఏడాది జింఖానా గ్రౌండ్‌లో టికెట్లకోసం జరిగిన తొక్కిసలాటను దృష్టిలోపెట్టుకున్న హెచ్‌సిఎ ఈసారి మొత్తం టికెట్లను ఆన్‌లైన్‌లోనే విక్రయిస్తోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాల్లో కొనసాగిన సూచీలు చివరికి లాభాల్లోకిమళ్లాయి. దీంతో సెన్సెక్స్ 60వేల మార్కుని తిరిగి అందుకుంది. నిఫ్టీ 18వేల కీలక మైలురాయికి చేరువైంది. డిసెంబరు నెలలో అమెరికా సహా భారత్‌లోనూ ద్రవ్యోల్బణం తగ్గడం సూచీల సెంటిమెంటును పెంచింది. ఇన్వెస్టర్లు కీలక షేర్లలో కనిష్టాల వద్ద కొనుగోళ్లకు దిగారు. ఈ పరిణామాలకు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు దన్నుగా నిలిచాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ చివరికి 303 పాయింట్లు పెరిగి 60,261 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 98 పాయింట్లు పెరిగి 17,956 పాయింట్ల వద్ద నిలి చింది. టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్



ఫైనాన్స్, టిసిఎస్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, హెచ్‌డి ఎఫ్‌సి, బజాజ్ ఫిన్ సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, రిలయన్స్ ఇండ స్ట్రీస్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టపోయాయి. మెటల్, పవర్, పిఎస్‌యు బ్యాంకు సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం చొప్పున పుంజుకోవడం తో అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.33 వద్ద నిలిచింది. మూడో త్రైమాసికంలో ఇన్ఫోసిస్ లాభాలు కూడా అంచనాలను మించిన విషయం విదితమే. శుక్రవారం ఈ షేర్లు ఆరంభంలో కాస్త తడబడినప్పటికీ, తర్వాత కోలుకొని రూ.1,519 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరాయి. చివరికి 1.58 శాతం పెరిగి రూ.1,504 వద్ద స్థిరపడింది. రైల్‌వికాస్ నిగమ్ లిమిటెడ్‌కు ఇటీవల దక్షిణ రైల్వే, చెన్నై మెట్రో రైల్ నుంచి రూ.1,173 కోట్లు విలువ చేసే ఆర్డర్ వచ్చిన విషయం విదితమే. దీంతో కంపెనీ షేరు గత మూడు రోజుల్లో 13శాతానికిపైగా పెరిగింది.

## భారత్ రాకుండా లంచాలు ఎరవేస్తున్న చోక్సీ !

**ఛండీగఢ్, జనవరి 13:** పంజాబ్ నేషనల్ బ్యాంకుకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి విడిచి పారిపోయిన మెహుల్ చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఫైనాన్షియల్ క్రైమ్ ఇన్వెస్టిగేటర్, ప్రముఖ ఎడిటర్ కెన్నెత్ రిజోక్ తెలిపారు. చోక్సీ లంచాల భాగోతంపై కెన్నెత్ రిజోక్ తన బ్లాగ్‌లో ఓ ఆర్టికల్‌ను పోస్ట్ చేశారు. ఆ న్యూస్ ఆర్టికల్‌లో కరేబియన్ దేశమైన ఆంటిగ్వాలో ఉంటున్న చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేలా ఉన్నతాధికారులకు లంచాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఇక్కడ అతనిని అదుపులోకి తీసుకొని భారత్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్న ఇంటర్‌పోల్ ప్రయత్నాలకు స్థానిక అధికారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. అంతే కాకుండా న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా ఆంటిగ్వా ప్రభుత్వ పెద్దలతో పాటు సీనియర్ పోలీస్ అధికారి అడోనిస్ హెన్రీ వంటి అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా తన అప్పగింతను ఆలస్యం చేస్తున్నట్లు తేల్చారు. భారత్‌లో బ్యాంకుల్ని కొల్లగొట్టిన చోక్సీ ఆంటిగ్వాలో పెద్దఎత్తున రెస్టారెంట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. చోక్సీకి సొంతమైన జోలీ హార్బర్ రెస్టారెంట్‌లో హెన్రీని పలుమార్లు కలిసినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. హెన్నీని కలవడం మాత్రమే కాదని, లంచం ఇచ్చి



న్యాయవిచారణ ఆలస్యంగా జరిగేలా మేజిస్ట్రేట్ కాన్లిఫ్ క్లార్క్‌ని కూడా ప్రభావితం చేస్తున్నారని నివేదికలో హైలెట్ చేశారు. క్లార్క్, హెన్రీలు కుట్రపన్ని ఇంటర్ పోల్ అధికారులకు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారని, అందుకు తగిన సాక్ష్యాధారాలు తన వద్ద ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాబట్టే చోక్సీని ఇండియాకు తీసుకొని రావడం కష్టతరంగా మారిందన్నారు.

## క్షీణించిన హెచ్‌సిఎల్ షేర్లు

**ముంబై, జనవరి 13:** డిసెంబరు త్రైమాసికంలో బలమైన పనితీరు ఉన్నప్పటికీ శుక్రవారం ఇంట్రాడేలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు బిఎస్‌ఇలో 3శాతం క్షీణించాయి. బలహీనమైన మార్చి త్రైమాసికంని సూచిస్తూ మొత్తం ఆదాయ వృద్ధిని తగ్గించడంతో హెచ్‌సిఎల్ టెక్నాలజీలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సేవల సంస్థ 2023 కోసం ఆదాయాలను 50 బిపిఎస్ తగ్గించింది. దీంతో స్టాక్‌లో ఒత్తిడి నెలకొంది. అయితే మూడవ త్రైమాసిక ఫలితాలకు ముందు గత నాలుగు ట్రేడింగ్ రోజులలో, స్టాక్ 4శాతం ర్యాలీ చేసింది. మూడవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ హెచ్‌సిఎల్ టెక్ బలహీనమైన ప్రపంచ స్థూల ఆర్థిక వాతావరణంతో పోలిస్తే గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 18.8 శాతం పెరుగుదలతో మూడవ త్రైమాసిక, 2023కి రూ.4,096 కోట్ల నికర లాభంతో బలమైన త్రైమాసికాన్ని నివేదించింది. కంపెనీ నికర కన్సాలిడేటెడ్ ఆదాయం 19.6 శాతం పెరిగి రూ.26,700 కోట్లకు చేరింది. ఇది యేడాది క్రితం రూ.22,331 కోట్లుగా ఉంది. మూడవ త్రైమాసికం 2023లో హెచ్‌సిఎల్ టెక్ 5శాతం త్రైమాసికానికి స్థిరమైన కరెన్సీ ఆదాయ వృద్ధిని అందించింది. వేతనాల పెంపుదల ఉన్నప్పటికీ రెండవ త్రైమాసికం 2023, 2023 మూడవ త్రైమాసికం కంటే హెచ్‌సిఎల్ టెక్ మార్జిన్ మెరుగుదల భరోసానిస్తుంది. ఐటి సేవలకు డిమాండ్ క్రమంగా బలహీనంగా ఉంటుందని భావిస్తున్న వాతావరణంలో బలమైన వృద్ధి, మార్జిన్ పనితీరు, హెచ్‌సిఎల్ టెక్ వ్యాపారంపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుకుంది. త్రైమాసికంలో హెచ్‌సిఎల్ టెక్ బలమైన పనితీరు కాలానుగుణంగా బలమైన పిఅండ్‌పి వ్యాపారంలో పుంజుకోవడం సహాయపడింది. అయితే ఊహించిన దానికంటే ఎక్కువ ఫర్‌లాఫ్‌ల ప్రభావంతో ఐటి సేవల పనితీరు తగ్గింది. బలహీనమైన నాలుగవత్రైమాసికం కారణంగా కంపెనీ 2023కోసం ఆదాయ మార్గదర్శకాలను 50 బిపిఎస్ తగ్గించడానికి కారణం కావచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.




## ఉద్వాసనతో పాటు జీతాలు తగ్గిస్తున్న టెక్ దిగ్గజాలు

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, జనవరి 13:** ప్రపంచంలోని ప్రముఖ టెక్ కంపెనీలు ఉద్యోగులను తొలగించాయి. తాజాగా ఐటి మేనేజ్‌మెంట్‌లు ఇప్పుడు ఖర్చు లను తగ్గించడానికి సిఇఒ జీతాలను తగ్గించడం ప్రారంభించాయి. అధిక ఆదాయాలు, లాభాలు ఉన్నప్పటికీ టెక్ కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. డిసెంబరులో గూగుల్ పేరెంట్ అల్ఫాబెట్ మేనేజ్‌మెంట్ ఆమోదించిన కొత్త వేతన విధానంలో సుందర్ పిచాయ్ మొత్తం జీతంలో ఎక్కువ భాగాన్ని కలిగి ఉన్న పరితీరు షేర్ యూనిట్‌ల నిష్పత్తి 43శాతం నుంచి 60శాతానికి పెంచింది. ఆన్ టార్గెట్ పనితీరు స్టాక్ యూనిట్ల చెల్లింపు మొత్తంలో పనితీరులో 50శాతం నుంచి 55 శాతానికి పెంచారు. పెట్టుబడిదారుల ప్రయో జనాల కోసం 2023లో తన జీతంలో 40శాతం తగ్గించుకున్నారు ఆపిల్ సిఇఒ అయిన టిమ్ కుక్. ప్రస్తుతం 49మిలియన్ డాలర్ల జీతం మాత్రమే తీసుకుంటున్నట్లు ప్రకటించారు. జీతం కోత కోసం టిమ్ కుక్‌ను యాజమాన్యం కోరనప్పటికీ ఆయన తన జీతాన్ని తగ్గించుకున్నాడు. టిమ్‌కుక్ జీతంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న పనితీరు ఆధారిత ప్లేను 2023లో 50శాతం నుంచి 75శాతానికి పెంచారు. ఈ ట్రెండ్ 2023లోనే కాకుండా రాబోయే సంవత్సరాల్లో కూడా కొనసాగుతుం దని అంచనా. 2022లో, టిమ్ కుక్ 99.4 మిలియన్ డాలర్ల జీతం సంపాదించాడు. ఇందులో మూల వేతనంలో 3 మిలియన్ డాలర్లు, స్టాక్ లో 83 మిలియన్ డాలర్లు ఉన్నాయి. 2021 లో టిమ్ కుక్ సుమారు 98.7 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను కలిగి ఉన్నారు. ప్రస్తుత నిర్ణ యాల ప్రకారం, ఆపిల్ మేనేజ్‌మెంట్ నిర్దేశించిన లక్ష్యాన్ని బట్టి అతనికి వాటా ఇచ్చారు. గతంలో కంపెనీ లక్ష్యం 50శాతానికి చేరుకుంటే 83 మిలియన్ డాలర్ల షేర్లు ఇచ్చారు. 2023 నుంచి టార్గెట్ 75శాతానికి చేరుకుంటేనే షేర్లు ఇస్తారు. గూగుల్ సుందర్ పిచాయ్‌కి కూడా ఇదే లక్ష్యాన్ని నిర్దేశించారు.



## ఓలా మరోసారి ఉద్యోగుల తొలగింపు!

**ముంబై, జనవరి 13:** రైడ్ షేరింగ్ సంస్థ ఓలా కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థకు చెందిన అన్నీ విభాగాలకు చెందిన ఉద్యోగుల్లో సుమారు 200మందిని ఫైర్ చేసింది. సంస్థ పునర్నిర్మాణం పేరు తో గతేడాది 1100 మంది ఉద్యోగుల్ని ఇంటికి పంపిన ఓలా, తాజాగా మరోసారి ఉద్యోగల్ని ఇంటికి సాగనంపేందుకు శ్రీకారం చుట్టింది. ఐఎన్‌సి 42 నివేదికల ప్రకారం, ఓలా సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపా ల్లోని ఓలా క్యాబ్స్, ఓలా ఎలక్ట్రిక్ 200 మంది ఉద్యోగు లకు పింక్ స్లిప్‌లు జారీచేసినట్లు తెలుస్తోంది. అయితే గతసెప్టెంబర్ నుంచి ఉద్యోగుల తొలగింపుపై సంస్థ సిఇఒ భవిష్ అగర్వాల్ చర్చిస్తున్నారని, తాజాగా నిర్ణయం మేరకు ఐటి ఉద్యోగులపై కంపెనీ వేటు వేసిందని వెలుగులోకి వచ్చినట్లు రిపోర్ట్‌లు హైలెట్ చేస్తున్నాయి. ఓలా కూడా ఉద్యోగుల తొలగింపుల్ని ధృవీకరించింది.




## రికార్డు స్థాయిలో రోల్స్ రాయిస్ సేల్స్

**ముంబై, జనవరి 13:** ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ రోల్స్ రాయిస్ అమ్మకాలు రికార్డు సృష్టించినట్లు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టోర్‌స్టన్ ప్రకటించారు. 118 యేళ్ల కంపెనీ చరిత్రలో తొలిసారి 6,021 కార్లను 2022లో సేల్ చేసినట్లు తెలిపారు. 2021తో పోలిస్తే 8శాతం వృద్ధిని కనబరచడంపై హర్షం వ్యక్తం చేశారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పలు కస్టమైజేషన్‌లు చేస్తుండడంతో కమిషన్లు కూడా ఎక్కువ మొత్తంలో సంపాదించినట్లు చెప్పారు. దాదాపు అన్ని మోడళ్లూ రాణించడంతో 2022 తమకు మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. ఇదే ఉత్సాహంతో ఈ యేడాది కూడా మంచి వృద్ధిని సాధించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. 2023కిగాను ఇప్పటికే అడ్వాన్స్‌డ్ బుకింగ్‌లు నమోదు కాగా, ముమ్ముందు ఆర్డర్లు మరింత పెరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. మిడిల్ ఈస్ట్, ఆసియా పసిఫిక్ రీజియన్లలో అమ్మకాలు ముందంజలో ఉండగా, అమెరికా, ఐరోపాల నుంచి కూడా మంచి డిమాండ్ ఉందని రోల్స్ రాయిస్ తెలిపింది. చైనా, హాంకాంగ్‌లో కొవిడ్ పరిస్థితుల కారణంగా గతేడాది అమ్మకాలు మందగించినప్పటికీ, ఇతర దేశాల్లో మంచి వృద్ధి కనబరచడంతో ఆ నష్టాన్ని ఎదుర్కొన్నట్లు ఈ బిఎండబ్ల్యూ అనుబంధ సంస్థ వివరించింది. ఈ యేడాది 20 వసంతంలోకి అడుగు పెడుతుండగా, దీర్ఘకాల ప్రణాళికలతో స్థిరమైన వృద్ధి సాధించేందుకు సిద్ధపడుతున్నట్లు టోర్‌స్టెన్ తెలిపారు. స్పెక్ట్రే పేరుతో ఎలక్ట్రిక్ కార్ల తయారీలోకి అడుగుపెడుతున్నట్లు కంపెనీ ఇప్పటికే ప్రకటించింది. ఈ విభాగంలో అనుకున్న దానికంటే ఎక్కువ ఆర్డర్లు సాధించినట్లు ఆయన చెప్పారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14